@vaartanews @mvnewstv
మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
www.mivaartanews.com
TGBIL/25/A0512
ఆదివారం
01 నవంబర్ 2026
సూర్యపేట, హైదరాబాద్
MANA MI VARTA NEWS
సంపుటి : 02
సంచిక : 119
పేజీలు : 12 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తాస్వామి తెలుగు దినపత్రికకు విలేకరులు కావలెను.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు,
మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికీ అవకాశం ఉంటుంది
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
91-8522888459 9515342857

PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE



భారత వ్యతిరేక శక్తుల కుట్ర!

- దేశ విభజనకు ప్రయత్నాలు..
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- సోషల్ మీడియాలో అబద్ధాలు, వదంతులతో అస్థిరత సృష్టించే యత్నం
- భారతీయుల ఐక్యతే దేశానికి రక్షణ కవచం
- సర్దార్ పటేల్ 151వ జయంతి వేడుకల్లో ప్రధాని మోదీ వ్యాఖ్యలు



దిల్లీ మార్చ్‌కు రాహుల్ పిలుపు!

- అనుమతి లేదన్న పోలీసులు.. దేశ రాజధానిలో రాజకీయ వేడి
- నవంబర్ 1న రామ్‌లీలా మైదానంలో ఇండీ కూటమి భారీ ర్యాలీ
- మోదీ, అమిత్ షా, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నిరసన
- ట్రాఫిక్ ఆంక్షలు.. భారీ భద్రతా ఏర్పాట్లు

వేలం ద్వారా నిధుల సమీకరణకు
సీఎం యోచన

550 ఎకరాల భూమి.. తెలంగాణ రాజకీయాల్లో కొత్త దుమారం!

మియాపూర్ భూములపై సుప్రీంకోర్టు తీర్పు..

- వేల కోట్ల ఆస్తి వినియోగంపై కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం
- ప్రభుత్వానికి అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు
- భూమిని వేలం వేస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి
- బీఆర్ఎస్ అభ్యంతరం.. భవిష్యత్ తరాల ఆస్తిని అమ్మొద్దని డిమాండ్
- 400 ఎకరాలు ఖాళీ.. 150 ఎకరాల్లో నివాసాలు
- భూముల వినియోగంపై సర్కారు నిర్ణయంపై ఉత్కంఠ



హైదరాబాద్

హైదరాబాద్ శివారు మియాపూర్‌లోని 550 ఎకరాల ప్రభుత్వ భూమి వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. రెండు దశాబ్దాలకు పైగా కొనసాగిన న్యాయపోరాటానికి సుప్రీంకోర్టు తీర్పుతో తెరపడగా.. ఇప్పుడు ఆ భూముల భవిష్యత్తుపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం మొదలైంది. ప్రభుత్వానికి చెందిన విలువైన భూమిని ఎలా వినియోగించాలనే అంశం రాజకీయ వివాదంగా మారింది. మియాపూర్ గ్రామంలోని సర్వే నంబర్లు 100, 101 పరిధిలో ఉన్న సుమారు 550.39 ఎకరాల భూమిపై ప్రైవేటు వ్యక్తులు, సంస్థలు దాఖలు చేసిన అప్పీళ్లను అక్టోబర్ 29న సుప్రీంకోర్టు కొట్టివేసింది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ.. ఈ భూమిపై ప్రభుత్వ యాజమాన్య హక్కును ధ్రువీకరించింది. భూమిపై హక్కులు - మిగతా3లో



మోడల్ స్కూళ్లకు పబ్లిక్ స్కూళ్ల హోదా!

- రూ.787.54 కోట్లతో విద్యాశాఖ భారీ ప్రణాళిక
- 194 పాఠశాలల్లో 1 నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్య
- 2027-28 విద్యా సంవత్సరం నుంచి అమలుకు ప్రతిపాదనలు
- అదనంగా 58,200 సీట్లు.. ప్రాథమిక విద్యకు పెద్దపీట

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలోని మోడల్ పాఠశాలల రూపురేఖలు మారనున్నాయి. ప్రస్తుతం 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్య అందిస్తున్న 194 మోడల్ స్కూళ్లను తెలంగాణ పబ్లిక్ స్కూళ్లుగా (టీపీఎస్) మార్చేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. ఇందుకోసం రూ.787.54 కోట్లతో సమగ్ర ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించింది. ప్రభుత్వ ఆమోదం లభిస్తే 2027-28 విద్యా సంవత్సరం నుంచి కొత్త విధానం అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. మోడల్ - మిగతా3లో

సీఈసీపై ఇండీ కూటమి బహిరంగ అభిశంసన!

జ్ఞానేశ్ కుమార్‌పై ఖర్గే తీవ్ర ఆరోపణలు

ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్..

2023 నియామకాల చట్టాన్ని రద్దు చేయాలని తీర్మానం

బ్యాలెట్ పేపర్లతోనే ఎన్నికలు నిర్వహించాలని పట్టుబాటు

దిల్లీలో మాక్ పార్లమెంట్





పేదరికం తగ్గింపులో భారత్ పురోగతి!

- ప్రపంచ బ్యాంక్ గణాంకాలే నిదర్శనం.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్య
- 57.7 శాతం నుంచి 16.1 శాతానికి పేదరికం తగ్గింపు
- 49.6 కోట్ల మంది పేదరిక రేఖ నుంచి బయటకు
- సంక్షేమ పథకాలతో చివరి లబ్ధిదారుడికి ప్రయోజనాలు
- కాంగ్రెస్ పాలనతో పోల్చిన కిషన్‌రెడ్డి

హైదరాబాద్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ పాలనలో దేశంలో పేదరికం తగ్గిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ప్రపంచ బ్యాంక్ విడుదల చేసిన పావర్టీ అండ్ ఈక్విటీ బ్రీఫ్ గణాంకాలను ఉటంకిస్తూ.. 2011 నుంచి 2023 మధ్య కాలంలో 49.6 కోట్ల మంది భారతీయులు పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపారు. ఈ కాలంలో పేదరిక రేటు 57.7 శాతం నుంచి 16.1 శాతానికి తగ్గినట్లు పేర్కొన్నారు. రోజుకు మూడు డాలర్ల ఆదాయ పరిమితి ఆధారంగా - మిగతా3లో


అన్నదాతకు నవంబర్ వానలే ఆశ!



- అడుగంటుతున్న జలాశయాలు.. ఎండుతున్న పంటలు..
- ఎండిపోతున్న ప్రాజెక్టులు.. తరుముకొస్తున్న కరువు..
- నవంబర్ అన్నదాతను ఆదుకుంటుందా..?
- ఏపీ, తెలంగాణలో వర్షాభావ పరిస్థితులు
- ఏపీలో 30.5 శాతం.. తెలంగాణలో 25 శాతం వర్షపాతం లోటు
- వానల కోసం ఎదురుచూస్తున్న రైతులు
- రబీ సాగుపై నీటి కొరత ప్రభావం
- చేతికొచ్చిన పంటను కాపాడుకోవడమే సవాల్

అమరావతి / హైదరాబాద్

వానాకాలం ముగింపు దశకు చేరుకుంటున్నా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వ్యవసాయ రంగం ఆందోళనకర పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఖరీఫ్ పంటలు చేతికొచ్చే సమయంలో పొలాల్లో తేమ తగ్గిపోవడం, చెరువులు, జలాశయాల్లో నీటిమట్టాలు పడిపోవడం, భూగర్భ జలాలు అడుగంటడం రైతులను కలవరపెడుతున్నాయి. ఇప్పటికే వర్షాభావ పరిస్థితులు నెలకొన్న ప్రాంతాల్లో పంటలను కాపాడుకోవడం కష్టంగా మారింది. మరోవైపు రబీ సాగుకు నీటి - మిగతా3లో



బంగాళాఖాతంలో కొత్త వాయుగుండం

- ఇస్రో శాటిలైట్ కెమెరాకు చిక్కిన దృశ్యాలు
- బంగాళాఖాతంలో ఏర్పడిన కొత్త వాతావరణ వ్యవస్థ
- ఇస్రోకు చెందిన ఇన్ శాట్-3డీఎస్ శాటిలైట్ ద్వారా గుర్తింపు
- ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదులుతున్న అల్పపీడనం
- ఏపీ తీరంలో అతి భారీ వర్షాలు, ఈదురుగాలులకు అవకాశం

అఖండ భారత రూపశిల్పికి ఘన నివాళి!

- జాతి ఉక్కుమనిషి పటేల్‌కు ప్రధాని, రాష్ట్రపతి వందనం
- స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద మోదీ పుష్పాంజలి
- ఆధునిక భారత నిర్మాణంలో పటేల్ పాత్ర చారిత్రాత్మకం: ముర్ము
- దేశ ఐక్యతకు ఆయన ఆశయాలే మార్గదర్శకం: అమిత్ షా



ఇంధన సరఫరాలో ఆంక్షలు.. అడ్డంకులు వద్దు!

జీ20 వేదికగా భారత్ గళం.. జైశంకర్ కీలక వ్యాఖ్యలు

చమురు రవాణా మార్గాలకు ఆటంకాలు సృష్టించొద్దు

సైనిక చర్యలతో సమస్యలు పరిష్కారం కావు.. దౌత్యానికే ప్రాధాన్యం

ఎల్‌పీజీ సరఫరాలో స్థిరత్వం తప్పనిసరి



సంపాదకీయం

ఇంట్లో మంట పెట్టనున్న

ఎల్ నినో !

ఎల్ నినో. ఇపుడు ఈ పదమే భయపెడుతోంది. ఇప్పటిదాకా చూసిన ఎల్ నినో అన్నది ఒక ట్రైలర్ అయితే రానున్న ఆరేడు నెలలలో వచ్చేది సూపర్ ఎల్ నినో అంటున్నారు. అది అత్యంత భయంకరంగా ఉండబోతోంది అని చెబుతున్నారు. ఏకంగా ప్రతీ ఇంట్లో మంట పెట్టనుంది అని అంచనా వేసి మరీ చెబుతున్నారు. పొయ్యి కింద పొయ్యి మీద రెండింటికీ కలిపి ఒకేసారి కరవు తీసుకుని వచ్చే పవర్ ఫుల్ సూపర్ ఎల్ నినోని దేశం చూస్తోంది. ప్రత్యేకించి దక్షిణాది రాష్ట్రాలలో దీని ప్రభావం అత్యధికం అని చెబుతున్నారు. మరి ఇంతలా ఎల్ నినో వచ్చి మీద పడితే ఏమి చేయాలి అంటే చేయాల్సిన విధంగా పొదుపు చర్యలు ఎవరి మటుకు వారు పాటిస్తే తక్కువ నష్టంతో కష్టం తో బయటపడతామని దీని గురించి అంచనా వేస్తున్న వారంతా చెబుతున్నారు ఎల్ నినోతో పాటే వెంట వచ్చేవి నీటి కొరత, అలాగే అధిక వేడిమి, నిత్యావసర ధరలు భారీగా పెరుగుదల. ఇక ఒకదానితో ఒకటి లింక్ అయి ఉన్న ప్రతీ వస్తువూ ఎల్ నినో తో తీవ్రమైన ప్రభావమే చూపిస్తుంది అంటున్నారు. ముందుగా నీటి కొరత అయితే పట్టి పీడిస్తుంది అని అంటున్నారు. భూగర్భ జలాలు దారుణంగా పడిపోవడంతో తాగేందుకు కూడా నీరు ఉండని దారుణమైన పరిస్థితులను అంతా చూడబోతున్నారు అని చెబుతున్నారు. మరి ఈ సమయంలో ఏమి చేయాలి అంటే ఉన్న నీటిని ఇప్పటి నుంచే జాగ్రత్తగా పొదుపు చేసుకోవాలి. రెండు చెంబులు వాడాల్సిన చోట ఒక చెంబు వాడాలి. అలాగే పారబోయడం, నీటిని వృధా చేయడం అసలు చేయరాదు అని అంటున్నారు. ఇక తాగేందుకే నీటి కొరత ఉంటే పంటలకు ఎలా అన్నది పెద్ద ప్రశ్న. అలా పంటలు కూడా పూర్తిగా పండని స్థితి ఉంటుంది. దాంతో అందరూ తినే బియ్యానికి కూడా ఎక్కువగా కొరత ఏర్పడుతుందని చెబుతున్నారు. ఇప్పటికే ఎల్ నినో ప్రభావం అని చూపిస్తూ బియ్యం ధరలను ఎక్కడికక్కడ పెంచేస్తున్నారు. రానున్న ఆరు నెలలలో వీటి ధరలు ఇంకా ఎక్కువగా పెరగవచ్చు అని అంటున్నారు. దాంతో అన్నం ముద్ద ప్రతీదీ ఇపుడు అత్యంత విలువ కాబోతోంది. అనవసరంగా అన్నం పారేయడం అయితే చేయవద్దు అన్నది పెద్దల మాట. ఉన్న ముద్దను జగ్రత్తగా వాడుకోవడం మరో మంచి మాట. నిత్యావసరాలు అన్నీ కేవలం బియ్యం మాత్రమే కాకుండా నిత్యావసరాలు అన్నీ కూడా అత్యధిక ధరలు పలుకుతాయి. అది సామాన్యుడు కొనలేని స్థితికి వెళ్ళిపోతాయని అంటున్నారు. పప్పుల నుంచి వంట నూనెల నుంచి ఉల్లిపాయలు, చింతపండు, వంట గ్యాస్ నుంచి అన్నీ కూడా ఆకాశాన్ని అంటేలా ధరలు పెరిగిపోతాయని అంటున్నారు. ఇక కూరగాయల ధరలు ఇప్పటికే మార్కెట్ లో అదిరిపోతున్నాయి. ఇవి ఇంకా పెరిగి కిలో వంద రూపాయలు పై దాటినా ఆశ్చర్యం లేదని అంటున్నారు. విద్యుత్ కొరత : విద్యుత్ అన్నది ఎలా తయారవుతుంది అంటే నీటి నుంచే ఎక్కువ అన్నది తెలిసిందే. పైగా ఇది చవక అయినది కూడా. మరి నీరే లేని చోట విద్యుత్ ఉత్పత్తి భారీగా తగ్గిపోతుంది. దాంతో తీవ్రమైన విద్యుత్ కొరత ఏర్పడుతుంది అని అంటున్నారు. అందుకే ఇప్పటి నుంచే కరెంట్ ని కూడా పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. ఎక్కువగా ఫ్యాన్లు ఏసీలు లైట్లూ వేసి వృధా చేస్తే రేపటి రోజున విద్యుత్ ఉండని నేపథ్యం ఉంటుంది. వస్తుంది కదా కరెంట్ అని ఈ రోజు ఖర్చు చేయడం కాదు తగ్గిస్తే అదే రేపటికి మనకు వెలుగు ఇస్తుంది అన్నది గుర్తెరగాలి.ఇక సూపర్ ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అనవసర ఖర్చులను అదుపు చేయాలని సూచిస్తున్నారు. వేయి రూపాయలు ఖర్చు చేయాల్సిన చోట అయిదు వందలకే పరిమితం కావాలి. విలాసం ఏదో అవసరం ఏదో గుర్తించి ఆ విధంగా మసలుకోవాలని అంటున్నారు. ఎందుకంటే పెరిగే ధరలతో డబ్బు విలువ అమాంతం పడిపోతుంది. వందకు వచ్చేది రెండు వందలకు ఎగబాక వచ్చు. అపుడు నిత్యావసరాలకే ఎక్కువ బడ్జెట్ అవుతుంది. కాబట్టి చేతిలో డబ్బు ఉంచుకోవాలి. అది ప్రాణప్రదంగా ఖర్చు చేయాలని సూచిస్తున్నారు. అయితే సూపర్ ఎల్ నినో అని భయపడి వణికిపోయి ఇప్పుడే మొత్తం సరుకులు అన్నీ కొనేసి ఇంట్లో వేసుకున్నా కూడా అది కూడా తప్పే అవుతుంది. ఎందుకంటే డిమాండ్ అండ్ సప్లై చైన్ తో సాగే ప్రపంచంలో ఈ విధంగా తొందర పడితే మరింతగా ధరలు పెరిగి ఆ ప్రభావం ఇతర వస్తువుల మీద కూడా పడుతుంది. అందువల్ల జాగ్రత్తగా వ్యవహరిస్తే చాలు, అందరూ సూపర్ ఎల్ నినోని తట్టుకుని బయటపడతారని అంటున్నారు. వచ్చే ఆరు నెలలు గడిస్తే మాత్రం మంచి రోజులు వచ్చినట్లే అని అంటున్నారు. తస్మాత్ జాగ్రత్త.

అభివృద్ధి అంటే ఆర్భాటం కాదు..

ప్రజల జీవితాల్లో మార్పు!



దేశం అభివృద్ధి చెందుతోందని చెప్పడానికి భారీ భవనాలు, విశాలమైన రహదారులు, ఆకాశహర్మ్యాలు మాత్రమే కొలమానాలు కావు. సామాన్యుడి జీవన ప్రమాణాలు మెరుగుపడినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. ప్రతి కుటుంబానికి నాణ్యమైన విద్య, అందుబాటులో వైద్యం, ఉపాధి అవకాశాలు, తాగునీరు, మెరుగైన రవాణా సదుపాయాలు అందినప్పుడే అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరినట్లు భావించాలి.

ప్రభుత్వాలు మారుతున్నాయి.. పాలకులు మారుతున్నారు.. కొత్త పథకాలు, కొత్త హామీలు తెరపైకి వస్తున్నాయి. కానీ సామాన్యుడి జీవితంలో ఎదురయ్యే సమస్యలు మాత్రం పూర్తిగా పరిష్కారం కావడం లేదు. విద్య, వైద్యం, ఉపాధి వంటి మౌలిక అంశాలపై ప్రభుత్వాలు మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యాచరణలో కనిపించాలి. ప్రజాధనంతో చేపట్టే ప్రతి కార్యక్రమానికి జవాబుదారీతనం ఉండాలి.

నేటి సమాజంలో విద్య ఖరీదైన వ్యవహారంగా మారుతోంది. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల భారం మధ్యతరగతి కుటుంబాలను ఆర్థికంగా కుంగదీస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, ఉపాధ్యాయుల కొరత వంటి సమస్యలు పరిష్కారం కావాలి. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వాల ప్రథమ బాధ్యతగా ఉండాలి. అలాగే వైద్యం సామాన్యుడికి అందని భారంగా మారకుండా ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలి.

మరోవైపు నిరుద్యోగం యువతను తీవ్రంగా వేధిస్తోంది. ఉన్నత చదువులు పూర్తి చేసినప్పటికీ తగిన ఉద్యోగాలు లభించక ఎంతోమంది నిరాశకు గురవుతున్నారు. ఉద్యోగాల భర్తీతో పాటు పరిశ్రమల స్థాపన, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధికి ప్రోత్సాహం అవసరం. వ్యవసాయ రంగాన్ని కూడా నిర్లక్ష్యం చేయకూడదు. రైతుకు గిట్టుబాటు ధర, సాగునీరు, నాణ్యమైన విత్తనాలు, అవసరమైన సమయంలో పెట్టుబడి సాయం అందాలి.

అభివృద్ధి పేరుతో చేసే ప్రతి ఖర్చు ప్రజలకు ఉపయోగపడుతోందా లేదా అన్నది పరిశీలించాలి. ప్రాజెక్టులు ప్రారంభించడం ఎంత ముఖ్యమో, వాటిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అంతకంటే ముఖ్యం. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత ఉండాలి. అవినీతి, జాప్యం, రాజకీయ జోక్యానికి తావులేకుండా పాలన సాగాలి. ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులకు అసలైన జవాబుదారీ వ్యవస్థ. ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నించడం, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, హక్కుల కోసం గొంతెత్తడం ప్రజల బాధ్యత. అదే సమయంలో ప్రజల ఆకాంక్షలను గౌరవించి, విమర్శలను స్వీకరించి, తప్పులను సరిదిద్దుకోవడం పాలకుల బాధ్యత.

అధికారంలో ఎవరు ఉన్నారన్నది కాదు.. ప్రజల జీవితాల్లో ఎంతటి మార్పు తీసుకొచ్చారన్నదే పాలనకు అసలైన కొలమానం. అభివృద్ధి ప్రచారంలో కాదు.. ప్రజల అనుభవంలో కనిపించాలి!

ప్రజలకు కావాల్సింది వాగ్దానాల వర్షం కాదు.. సమస్యలకు శాశ్వత పరిష్కారం. ప్రారంభోత్సవాల ఆర్భాటం కాదు.. పూర్తయిన పనుల ఫలితం. ప్రచారంలో కనిపించే అభివృద్ధి కాదు.. ప్రతి ఇంటి గడపలో అనుభూతి చెందే మార్పు. ప్రజాధనంతో పాలన సాగించే ప్రతి ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. అధికారం అనేది హోదా కాదు.. ప్రజలకు సేవ చేసే బాధ్యత. ఈ సత్యాన్ని పాలకులు గుర్తించినప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన అర్థం, అభివృద్ధికి అసలైన పరమార్థం సిద్ధిస్తాయి. ప్రజల బతుకులు మారనప్పుడు ఎంతటి అభివృద్ధి గణాంకాలైనా నిరర్థకమే.. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపినప్పుడే అది నిజమైన ప్రగతి!

ధరల రోగానికి ఇదా చికిత్స?!



నియంత్రించాల్సిన వ్యవస్థలు నోరుమూసుకుంటే, పర్యవేక్షణ చేయాల్సిన ప్రభుత్వం పట్టనట్టుంటే జరిగేదేమిటో ప్రాణాంతక కేన్సర్ వ్యాధికి వాడే ఔషధాల ధరలు చుక్కలనంటడం చూస్తే స్పష్టంగా అర్థమవుతుంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వమూ, జాతీయ ఔషధ ధరల ప్రాధికార సంస్థ (ఎన్‌పీపీఏ) ప్రదర్శిస్తున్న అంతులేని నిర్లక్ష్యాన్ని సర్వోన్నత న్యాయస్థానం మొన్న మంగళవారం తీవ్రంగా దుయ్యబట్టాక ఆ వెంటనేకొంత కదలిక వచ్చిన జాడలు కనబడ్డాయి. అంతక్రితమే సుప్రీంకోర్టులో ఈ కేసు విచారణ సాగుతుండగా ఎంపికచేసిన 137 ఔషధాల గరిష్ఠ చిల్లర ధర (ఎంఆర్‌పీ)పై నియంత్రణ విధిస్తూ కేంద్రం ఆదేశాలిచ్చింది. వచ్చే నెల 9నుంచి అమల్లోకొచ్చేలా వీటి ధరలు తగ్గించామని ఉత్పత్తిదారులు ప్రకటించారు. మంచిదే. అయితే మొత్తం 543 కేన్సర్ ఔషధ రకాల్లో వీటి సంఖ్య ఏపాటి? చావు కబురు చల్లగా చెప్పినట్టు పేటెంటు, లైసెన్సు, ఇతర రకాల పరిరక్షణ వ్యవస్థల పరిధిలోకొచ్చే ఔషధాలకు మాత్రం ఈతగ్గింపు వర్తించదంటున్నారు ఉత్పత్తిదారులు.

ప్రజలందరి మేలూ కోరే ఆర్థిక వ్యవస్థ లేనిచోట నిరుద్యోగం, పేదరికం, అజ్ఞానం, అనారోగ్యంవంటి సమస్త రుగ్మతలూ ముసురుకుంటాయని కెనడాకు చెందిన ప్రజా వైద్యుడు డాక్టర్ నార్మన్ బెతూన్ చెప్పి దశాబ్దాలు దాటుతోంది. దాదాపు అన్ని ప్రభుత్వాలూ తమ ఆచరణ ద్వారా ఆయన చెప్పింది నూరుశాతం నిజమని నిరూపి స్తున్నాయి. ఉదాహరణకు ఊపిరితిత్తులతోపాటు పలు ఇతర కేన్సర్లకు వాడే మెర్క్‌కంపెనీ ఔషధం వంద మిల్లీగ్రాముల టీకా ధర రూ. 2.16 లక్షలు. ఇంత ధర వెచ్చించటం సాధారణ రోగులకు సాధ్యమేనా? 21 మాత్రలుగా ఉండే ఇమ్యూనోథెరపీ ఔషధం200 మిల్లీగ్రాముల ధర రూ. 24,435. ఈ రెండు రకాల ఔషధాలూ జాబితాలో లేవు. ఇవేకాదు... రూ. 10 లక్షల ఖరీదుచేసే మరో ఔషధం కూడా జాబితాలో గల్లంతయింది! అలాగే చాలావాటి ధరలు స్వల్పంగా... అంటే రూ. 100లోపే తగ్గాయి. రొమ్ము, ప్రొస్టేట్ తదితర కేన్సర్లకు వినియోగించే నాలుగైదు రకాల ఔషధాలు మాత్రం గణనీయంగా తగ్గాయి. ఉదాహరణకు కీమోథెరపీలో వాడే ఔషధం ధర రూ. 80,071 నుంచి రూ. 7,150కి, రొమ్ము కేన్సర్‌కు వాడే ఔషధం ధర రూ. 40,421 నుంచి రూ. 2,720కి, బహుళ కేన్సర్లకు వాడే ఔషధం ధర రూ. 69,852 నుంచి రూ. 13,512కు తగ్గాయి.

అసలు ఎంఆర్‌పీపై నియంత్రణ సరిపోతుందనుకోవటమే లోపభూయిష్టం.తగ్గించామని ఘనంగా చెప్పుకున్నంతసేపు పట్టదు అవి పెరగటానికి. ముడి సరుకుల ధరలు పెరిగితే అవి పైపైకి పోతాయి. చాలా రకాల ఔషధాలకు లక్షల రూపాయల ధర పెట్టడం వెనక అవి ప్రాణరక్షణకు ప్రభావవంతంగా తోడ్పడటంతప్ప మరేవిధమైన హేతుబద్ధతా లేదు. ఉత్పత్తిదారుల దగ్గర ధరను నియంత్రిస్తే వేరు. ఉదాహరణకు ఒక ఔషధ తయారీకయ్యే వ్యయానికి ఉత్పత్తిదారులు 42.8 శాతం అదనంగా వేసుకుని స్టాకిస్టులకు విక్రయిస్తారు. రోగులకెళ్లేలోగా మరిన్ని అంచెలుంటాయి. కొన్ని సందర్భాల్లో ఆస్పత్రులే నేరుగా కొని విక్రయిస్తాయి. ఈ క్రమంలో ప్రతిచోటా అదనపు లాభం వేసుకుంటూపోతారు. ఎంఆర్‌పీపై కేంద్రీకరిస్తే ఈ లాభార్జన స్వల్పంగా తగ్గుతుంది. ఆస్పత్రులైతే మందులపై 'కోల్పోయిన' దాన్ని గది అద్దె పెంచటంద్వారానో, మరో రకంగానో వసూలు చేస్తాయి. గతంతో పోలిస్తే కేన్సర్ మహమ్మారి విస్తృతి పెరిగింది. గ్రామాలు, నగరాలన్న తేడా లేకుండా అందరినీ కాటేస్తోంది. కారణాలు అందరికీ తెలుసు. సాగులో ఎరువులవాడకం, అధిక పాల ఉత్పత్తి కోసం పశువులకు విచక్షణారహితంగా ఇంజెక్షన్లివ్వటం, వాతావరణ కాలుష్యం, నదులు, భూగర్భ జలాల కాలుష్యం, ప్రమాదకరమైన ఆహార విక్రయాలు... ఇవన్నీ కేన్సర్ కారకాలు. సారాంశంలో ప్రభుత్వ విధానాలు కావొచ్చు... వాటి నిర్ల?్యపకత కావొచ్చు... ఈ ప్రాణాంతక వ్యాధికి మూలం. ప్రత్యక్షంగాలేదా పరోక్షంగా తామే ఈ మరణమృదంగానికి కారణమవుతూ... కనీసం ఔషధాల ధరలైనా సరిగా నియంత్రించలేనప్పుడు ప్రభుత్వాలుండి ఏం ప్రయోజనం? అందుకేకంటితుడుపు చర్యలు మానుకుని వాస్తవంగా జనానికి లబ్ధి చేకూరే విధానాలు అమల్లోకి తీసుకురావాలి.

ఇస్రో ప్రయోగం సక్సెస్..

న్యూఢిల్లీ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఖాతాలో మరో అద్భుత విజయం చేరింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలో ఉన్న సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్ ద్వారా ఎన్‌వీఎస్-03 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజనీర్ల బృందాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు. "జీఎస్ఎల్వీ-ఎఫ్18 ద్వారా ఎన్‌వీఎస్-03 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు నా అభినందనలు. మన స్వదేశీ నావిగేషన్ వ్యవస్థ 'నావిక్'ను బలోపేతం చేయడంలో ఈ ప్రయోగం ఒక ముఖ్యమైన ముందడుగు" అని ఆయన పేర్కొన్నారు. అత్యాధునిక సామర్థ్యాలతో కూడిన ఈ ఉపగ్రహం, కీలక సాంకేతికతల్లో దేశం ఆత్మనిర్భరత సాధించేందుకు మరింత దోహదపడుతుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన నావిగేషన్ సేవలు అందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. మన అంతరిక్ష శాస్త్రవేత్తల అంకితభావం, నైపుణ్యం దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నాయని మోదీ కొనియాడారు. 'నావిగేషన్ విత్ ఇండియన్ కాన్‌స్టలేషన్' (నావిక్) అనేది భారత్ సొంతంగా అభివృద్ధి చేసుకున్న ప్రాంతీయ నావిగేషన్ వ్యవస్థ. అమెరికాకు చెందిన జీపీఎస్ తరహాలోనే ఇది పనిచేస్తుంది. దేశ భద్రత, రవాణా, విపత్తుల నిర్వహణ, పౌర సేవలు వంటి అనేక రంగాల్లో కచ్చితమైన పొజిషనింగ్, టైమింగ్ సేవలను అందించడం దీని లక్ష్యం. ప్రస్తుతం ప్రయోగించిన ఎన్‌వీఎస్-03, నావిక్ కోసం రూపొందించిన రెండో తరం ఉపగ్రహాల్లో ఒకటి. ఇది నావిక్ వ్యవస్థకు మరింత శక్తిని అందించి, దాని సేవలను మరింత విస్తృతం చేయనుంది. ఈ ఉపగ్రహంలో స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన అటామిక్ క్లాక్ ఉండటం విశేషం. ఈ విజయంతో అంతరిక్ష రంగంలో స్వావలంబన దిశగా భారత్ మరో కీలక ముందడుగు వేసినట్లయింది.

జవహర్ నగర్ లో ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు - ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు

జవహర్ నగర్, అక్టోబర్ 31 : (వార్త ప్రతినిధి)





దేశ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ 42వ వర్ధంతిని పురస్కరించుకుని జవహర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. జవహర్ నగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి లిమాజీ మేయర్ మరియు జవహర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన గొప్ప నాయకురాలు ఇందిరాగాంధీ. బ్యాంకుల జాతీయం, గరీబీ హఠావో నినాదం, పాకిస్తాన్ పై విజయం వంటి ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపారు. ఆమె చూపిన బాటలోనే కాంగ్రెస్ పార్టీ నడుస్తుందని" అన్నారు. అనంతరం ఇందిరాగాంధీ పటానికి పూలమాల వేసి కాంగ్రెస్ నాయకులు వారి సేవలను గుర్తు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్, పల్లె సత్యం, వంశరాజ్, మాజీ కార్పొరేటర్లు మనోధర్ రెడ్డి, శారదా, ప్రేమల శ్రీనివాస్, మేడ్చల్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు మాట్ల శ్రీనివాస్, జవహర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాట్ల వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శులు నాయకం భాస్కర్, గజ్వెల్ శంకర్, డి ఎస్ ఎస్ వెంకటేశ్వర్లు, కోశాధికారి పొలాస కిరణ్ కుమార్, నాయకులు వీర్ల భుజంగం, జడల బాలకృష్ణ, కొలిపాక సాయికిరణ్, కన్నబోయిన రాజు యాదవ్, సుబ్రహ్మణ్యం రాజు, వడుపు రామకృష్ణ, విజయరాయి సోమేశ్ చారి, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చివరగా ఇందిరాగాంధీ ఆశయ సాధన కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

చిట్యాల లో ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

- ఇందిరాగాంధీ చిత్ర పటానికి నివాళి అర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దబ్బెట అనిల్

చిట్యాల, అక్టోబర్ 31: (మీవార్త)



ఇందిరా గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అనిల్

భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ దివంగత ఇందిరాగాంధీ 42 వర్ధంతి సందర్భంగా చిట్యాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశ సమగ్రత, అభివృద్ధి కోసం చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. పేదల సంక్షేమం కోసం బ్యాంకుల జాతీయీకరణ, హరిత విప్లవం, బంగ్లాదేశ్ విమోచనం వంటి సాహసోపేత నిర్ణయాలతో దేశాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టారని కొనియాడారు. ఆమె ఆశయాలను కొనసాగించడమే మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. ఇందిరాగాంధీ చూపిన ధైర్యం, నాయకత్వ లక్షణాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఆమె బాటలోనే పయనిస్తుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, జిల్లా నాయకులు చిలుకల రాయకోమురు బుర్ర శ్రీనివాస్ గౌడ్ బుర్ర లక్ష్మణ్ గౌడ్ మాజీ ఎంపీటీసీ గుర్రపు సునీత తిరుపతి కట్కూరి పద్మ నరేందర్ ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు ముద్దన నాగరాజు వార్డు సభ్యులు శనిగరపు మొగిలి తీగల నాగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంపెల్లి కిషన్ కొర్రి మైసయ్య పింగళి సతీష్ రెడ్డి చిలుముల రాజమొగిలి బుర్ర మల్లేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు మోత్కూరి సాయి కృష్ణ సర్వ శరత్ కుమార్ పన్నాల శశి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

- మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నివాళులు

ఉప్పల్, అక్టోబర్ 31 (మన మీ వార్త):







భారత మాజీ ప్రధానమంత్రి, దివంగత ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను ఉప్పల్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వే ఆఫ్ ఇండియా వద్ద ఉన్న ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, ఆమెకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. దేశ సమగ్రత, ఐక్యత, అభివృద్ధి కోసం ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి, బజారు జగన్నాథ్ గౌడ్, జలీల్ పాషాతో పాటు ఉప్పల్, హబ్సిగూడ, రామంతాపూర్, వెంకట్ రెడ్డి నగర్, హెచ్‌ఎంటీ నగర్, మల్లాపూర్, శక్తి సాయి నగర్, చిల్కానగర్ ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.డివిజన్ అధ్యక్షులు ఈగ ఆంజనేయులు ముదిరాజ్, అకిటి ఆగం రెడ్డి, నల్లవెల్లి మహేంద్ర ముదిరాజ్, కంది శ్రావణ్ రెడ్డి, నామ్ రాజిరెడ్డి, జమీల బేగం, మహేష్ యాదవ్, ఎసివీ కిట్టు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అమరేశ్వరి, లింగంపల్లి రామకృష్ణ, ఎండీ రఫీక్, గణేష్ నాయక్, అశ్వద్ధామ రెడ్డి, సాయి కిరణ్ గౌడ్, రాజేష్ ముదిరాజ్, బాలరాజు గౌడ్, తుమ్మల దేవి రెడ్డి, వల్లపు శ్రీకాంత్ యాదవ్, ఖాజా భాయ్, ప్యాట మురళి ముదిరాజ్, బొక్క సురేష్, బొట్టు రాజేష్, గంగపుత్ర భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, అలుగుల అనిల్, సల్ల ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, గొరిగె మహేష్, కృష్ణారెడ్డి, రామ్ రెడ్డి, శ్రీహరి, పూజారి హనుమంతు, మాశెట్టి రాఘవేంద్ర, సుమన్ కృష్ణారెడ్డి, కుమార్, జనగాం రామకృష్ణ, సుధాకర్, తుమ్మల రాజేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అన్వార్ పాషా, ఆఫ్జల్ భాయ్, సతీష్ ముదిరాజ్, విజయ్ కుమార్, సత్యనారాయణ, తోకట రాజు, బజార్ నవీన్ గౌడ్, మోహన్ నాయక్, నాగూర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

అలాగే బాలరాజ్, రాజన్న, రాజిరెడ్డి, నాగేశ్వర్ రావు, ముత్యాల జంగయ్య, చింటూ, అరుణ్ సాయి, సంధ్యా రాణి, అంబిక, సత్తన్న, భాస్కర్, షాగా శ్రీధర్, ప్రశాంత్ రెడ్డి, వాసు నాయక్, చింతకింది శ్రీనివాస్, సురేష్ యాదవ్, ఎంబీ రాఘవేంద్ర ప్రసాద్, అజీజుద్దీన్, సాయికుమార్, బాబురావు, సాయికిరణ్, నందన్ రాజ్, మహేందర్, శంకర్, అస్లం, ముక్తార్, సుభారెడ్డి, రాజేందర్ రెడ్డి, కిరణ్, శ్రీరాములు, సందీప్ భూషత్, తూర్పాటి జంగయ్య, జగదీష్, రాము గౌడ్, పల్లె రమేష్, శేఖర్, పిట్టల సాయిలు, సోను గౌడ్, నవాబ్, బాబు, ఫహీమ్, సురేందర్, ఈశ్వరి, గీత, విజయ, శోభ, సమత తదితరులు హాజరయ్యారు. డివిజన్ యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్, ఎస్సీ సెల్, బీసీ సెల్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇందిరాగాంధీకి నివాళులర్పించారు.ఖ

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని నిరసన

చిట్యాల. అక్టోబర్ 31 మీవార్త



సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయుల నిరసన

తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఎంఎస్ జేఏసీ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది.

చిట్యాల మండల కేంద్రంలోని మోడల్ స్కూలు ముందు రెండవ రోజు ఉపాధ్యాయులు ఎంఎస్ జేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో స్కూల్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టి ఉపాధ్యాయుల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, తమ డిమాండ్లను నెరవేర్చాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కోరారు.దీనికి సంబంధించిన వివరాలు

. 0 1 0 స్కూల్స్ విలీనం
ప్రమోషన్స్ రిక్రూట్మెంట్ కొత్త నియామకాలు
సిపిఎస్ అమౌంట్ సెటిల్మెంట్ డబ్బు పరిష్కారం
డి ఎ బకాయిల చెల్లింపు టీజీటీల నోషనల్ సర్వీస్
హెల్త్ కార్డులు హవర్లీ బేస్ ఉపాధ్యాయుల వేతనాల పెంపు. ఒకేషనల్ ట్రైనర్లకు మినిమం టైం స్కేల్, సకాలంలో వేతనాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు

జాతీయ ఐక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయం

- బీజేపీ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి వల్లపు జగన్ యాదవ్

రామంతాపూర్, అక్టోబర్ 31 (మన మీ వార్త):





భారతదేశ ఉక్కు మనిషి, దేశ తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి, జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని రామంతపూర్‌లో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. రామంతపూర్ మెయిన్ రోడ్డులోని పటేల్ విగ్రహానికి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా బీజేపీ ఓబీసీ ప్రధాన కార్యదర్శి వల్లపు జగన్ యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగన్ యాదవ్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని అనేక సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి జాతీయ సమైక్యతకు బలమైన పునాది వేశారని కొనియాడారు. పటేల్ దృఢ సంకల్పం, సమర్థ నాయకత్వం, దేశభక్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. దేశ సమగ్రత, ఐక్యతను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా, బీజేపీ నాయకులు రేవు నరసింహ కురుమ, తాళ్ల బాలకృష్ణ గౌడ్, చెల్లోజు ఎల్లాచారి, పలుగుల అంజయ్య పటేల్, బొడ్డుపల్లి ముత్యం, పూజారి సోమయ్య, ఉపేందర్ యాదవ్, తమ్మలి రవి, నాసు సతీష్, శివ గౌడ్, అశోక్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమోషన్లలో రిజర్వేషన్లు పకడ్బందీగా అమలయ్యేలా చూడాలి

(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 31, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



ప్రమోషన్లలో రిజర్వేషన్లు పకడ్బందీగా అమలు అయ్యే విధంగా చూడాలని జిల్లా రెవెన్యూ అధికారిని గీత నిజామాబాద్ ఉద్యోగుల సమైక్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసారు. శనివారం కలెక్టరేట్ లో ఉద్యోగుల సమైక్య నాయకులు డీఆర్వోకు రిప్రజెంటేషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కోర్ కమిటీ సభ్యులు నాంపల్లి, జాతీయ ఉపాధ్యక్షులు సురేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మారుతి, నిజామాబాద్ జిల్లా మాదిగ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు సైదు,లక్ష్మణ్, ఉపాధ్యక్షులు ఇందూరు శ్రీనివాస్,కోశాధికారి బి. సహదేవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవి, రిటైర్డ్ ఏవో గంగాధర్ పాల్గొన్నారు.

పటేల్ విగ్రహానికి నివాళ్ళర్పించిన ఎంపీ అర్వింద్

(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 31, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



భారత ఉక్కు మనిషి, దేశ సమైక్యతా రూపశిల్పి, మాజీ ఉప ప్రధానమంత్రి భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి (రాష్ట్రీయ ఏకతా దివస్) సందర్భంగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్, ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డితో కలిసి పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జాతీయ ఐక్యతకు కృషి చేసిన మహానుభావులు వల్లభ్ భాయ్ పటేల్



(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 31, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

జాతీయ ఐక్యత కోసం కృషి చేసిన మహానుభావులు ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. వల్లభ్ భాయ్ పటేల్ జయంతి సందర్భంగా శనివారం నగరంలోని వర్ని చౌరస్తాలో గల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 562 సంస్థానాలను విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. దేశ సమగ్రత ఐక్యతకోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తి దాయకమన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గుజరాత్ లో ప్రపంచంలోనే ఎత్తైన " స్టాచ్యూ ఆఫ్ యూనిటీ " పటేల్ విగ్రహాన్ని నిర్మించి ఘనమైన నివాళి అందించారన్నారు. అలాగే నిజాం నిరంకుశ పాలనకు ముగింపు పలికి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడానికి పటేల్ కీలక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ప్రధానంగా 1948 సెప్టెంబర్ 13న భారత సైన్యం హైదరాబాద్ సంస్థానంలో ఆపరేషన్ పోలో ప్రారంభించి, సెప్టెంబర్ 17న నిజాం లొంగుబాటు ప్రకటించడంతో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి, బీజేపీ కార్పొరేటర్లు కల్పే అర్చనా చిరంజీవి, జగదీష్ కులకర్ణి, మల్కాయి మహేందర్, మఠం పవన్, న్యాలం సునీత రాజు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును కాలరాసే సర్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి

(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 31, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక రైల్వే స్టేషన్ చౌరస్తాలో నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని మౌన నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని, ఓటు హక్కును హరించే చర్యలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్యానికి వెన్నెముక లాంటి ఓటు హక్కును పరిరక్షించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. అయితే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఆధ్వర్యంలో చేపడుతున్న సర్ ప్రక్రియ ప్రజాస్వామ్య స్ఫూర్తికి, భారత రాజ్యాంగ విలువలకు విరుద్ధంగా కొనసాగుతోందని విమర్శించారు. ఒకే వ్యక్తికి రెండు ఓట్లు ఉన్నాయనే కారణాలు చూపుతూ లక్షలాది మంది అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించడం ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే చర్య అని అన్నారు. ఎన్నికల జాబితాలను సరిదిద్దే పేరుతో ప్రజల ఓటు హక్కును హరించడం రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని పేర్కొన్నారు. 2002 నాటి పాత సాఫ్ట్‌వేర్‌లో నమోదైన పేర్లు, ఇంటి పేర్లలో ఉన్న స్పెల్లింగ్ పొరపాట్లను సాకుగా చూపుతూ ఓటర్లకు నోటీసులు జారీ చేయడం, తాతలు--ముత్తాతల గుర్తింపు పత్రాలు సమర్పించాలని కోరడం సాధారణ ప్రజలను అనవసర ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. అనుభవజ్ఞులైన బూత్ లెవల్ అధికారుల స్థానంలో సరైన సాంకేతిక పరిజ్ఞానం లేని సిబ్బందితో సర్ ప్రక్రియ నిర్వహించడం వల్ల అనేక తప్పిదాలు చోటుచేసుకునే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఓటర్ల పేర్లు తొలగించే పరిస్థితి ఏర్పడితే అది భారత ప్రజాస్వామ్య చరిత్రలో అత్యంత దురదృష్టకరమైన పరిణామమవుతుందని అన్నారు. ప్రజల ఓటు హక్కును రక్షించాల్సిన ఎన్నికల సంఘమే ప్రజలలో



భయాందోళనలు సృష్టించడం సమంజసం కాదన్నారు.ఈ పరిస్థితులకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి, యువజన, ప్రజాసంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు, కుశాల్,కిషోర్,రంజిత్, సన్ని,నిరాజ్, నగేష్, విష్ణు, భాను తదితరులు పాల్గొన్నారు.

జానపద నృత్యంలో రాష్ట్రస్థాయి కి ఎంపికైన విద్యార్థులు

- విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు సుధాకర్



చిట్యాల అక్టోబర్ 31 (మీవార్త)

జిల్లా స్థాయిలో నిర్వహించిన ఫోక్ డాన్స్ (జానపద నృత్య) పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,నైన్ పాక విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ ఘన విజయంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై పాఠశాల కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింపజేశారని పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం సుధాకర్ తెలియజేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన అభినందన సభలో మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయుడు గట్టు రఘు మార్గదర్శకత్వంలో విద్యార్థినులు ఫోక్ డాన్స్ పోటీలలో మండల స్థాయిలో జిల్లా స్థాయిలో తమ నృత్య నైపుణ్యాన్ని అద్భుతంగా ప్రదర్శించి ప్రథమ స్థానంతో పాటు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం నైన్ పాక పాఠశాల ప్రస్థానంలో ఇదొక మైలురాయి అని కొనియాడుతూ ఉపాధ్యాయుడిని మరియు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రణీత,పల్లవి,ప్రవీణ్ కుమార్, ప్రసాద్, నాగరాజ్, లోక శ్రీనివాస్, కోటేశ్వరరావు, రఘునాథ్, ఓదెలు, సిఆర్పి తిరుపతి, విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారి ప్రత్యేక చొరవతో మురుగునీటి డైవర్షన్ పనులు పునఃప్రారంభం!

- పటేల్ కుంట చెరువులోకి ఇక మురుగునీరు చేరదు

నాచారం, అక్టోబర్ 31(మన మీ వార్త):



పటేల్ కుంట చెరువులోకి చాలా రోజులుగా నిలిచిపోయిన వచ్చే మురుగునీటిని డైవర్షన్ పైపులైన్ ద్వారా చెరువు బయటకు మళ్లించే పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు



పునఃప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు ఇరిగేషన్ అధికారులతో కలిసి పటేల్ కుంట చెరువు వద్ద నిర్మించిన సీవరేజ్ డైవర్షన్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ డైవర్షన్ పనులు పూర్తయితే చెరువులోకి మురుగునీరు చేరకుండా నివారించవచ్చని, కేవలం వర్షపు నీరు మాత్రమే చెరువులోకి చేరేలా అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా, ఇప్పటికే చెరువు కట్టపై ఉన్న 2.5 ఎం ఎల్ డి. సామర్థ్యం కలిగిన ఎస్ టి పి కి అదనంగా మరో 5 ఎం ఎల్ డి సామర్థ్యంతో నూతన ఎస్ టి పి నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయని, తద్వారా శుద్ధి చేసిన నీటిని మాత్రమే చెరువులోకి విడుదల చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.త్వరలోనే చెరువులో పేరుకుపోయిన పూడికను తొలగించి, హెచ్ఎంటీ నగర్ చెరువు తరహాలో పటేల్ కుంట చెరువును కూడా సుందరీకరించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా స్థానిక బస్తీ వాసులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్, ఇరిగేషన్ ఈఈ మల్లేష్, డీఈ సాయి సుధాకర్, ఏఈ రాఘవేంద్ర, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక బస్తీ వాసులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల హాజరును పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 31, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ పారిశుధ్య కార్మికుల హాజరును తనిఖీ చేశారు. ఆయన వారి హాజరును ధృవీకరించి, వారు సమయానికి విధులకు హాజరవుతున్నారా, వారికి అప్పగించిన పారిశుధ్య పనులను సక్రమంగా నిర్వర్తిస్తున్నారా లేదా అని పర్యవేక్షించారు. నగరమంతటా పరిశుభ్రతను కాపాడటానికి సమయపాలన, క్రమం తప్పని హాజరు, పారిశుధ్య విధులను సమర్థవంతంగా నిర్వర్తించడం ప్రాముఖ్యతను కమిషనర్ చెప్పారు. ఈ తనిఖీలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ జవాన్లు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

మహారాష్ట్ర పీసీసీ చీఫ్‌కు మర్యాదపూర్వక కలిసిన కాంగ్రెస్ నాయకులు

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి అక్టోబర్ (31):



మహారాష్ట్ర పీసీసీ చీఫ్ హర్షవర్ధన్ వసంతరావును శనివారం నాగ్‌పూర్‌లో కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు కోడకంచి శ్రీనివాస్ గౌడ్ ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కొద్దిసేపు పరస్పరం మాట్లాడుకుని రాజకీయ, పార్టీ సంబంధిత అంశాలపై చర్చించినట్లు తెలిపారు.

భారతదేశ కీర్తి పతాకాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎగురవేసిన ధీర వనిత ఇందిరాగాంధీ

- చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి సుదర్శన్ గౌడ్

చిట్యాల అక్టోబర్ 31 మీవార్త

భారతదేశ కీర్తి పతాకాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎగురవేసిన ధీరవనిత ఇందిరా గాంధీ అని చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్ అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ రఫీ నేతృత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బండి సుదర్శన్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేశ సమగ్రత, ఐక్యత కోసం తన ప్రాణాలని అర్పించిన



అమరజీవి అని కొనియాడారు. ఆమె ప్రధానిగా ఉన్నప్పుడు తీసుకున్న సాహోసోపేతమైన నిర్ణయాలు..చూపించిన అచంచలమైన ధైర్యం నేటికీ దేశానికి దిక్సూచి అన్నారు. సమర్థవంతమైన నాయకత్వానికి, అంకిత భావానికి, నిలువెత్తు రూపం ఇందిరాగాంధీ అని, దేశంలో ఆర్థికాభివృద్ధి, పేదల సంక్షేమం వంటి అంశాలకు తన పాలనలో ప్రాధాన్యతనిస్తూ..దేశ అభ్యున్నతికి ఇందిరాగాంధీ చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. భారతదేశ రాజకీయ చరిత్రలో ధైర్యానికి, దృఢ సంకల్పానికి, నాయకత్వ పటిమకు ప్రత్యేకంగా నిలిచిన ఉక్కుమనిషి ఇందిరా గాంధీ అని, ఎన్నో సవాళ్లు, ఒడిదొడుకులు ఎదురైనా దేశ ప్రయోజనాలే లక్ష్యంగా సాగించిన ఆమె ప్రస్థానం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఇందిరాగాంధీ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇందిరమ్మ పాలనను అందిస్తూ..ప్రజాసంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ..అనేక కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నడిగోటి రాము, చాట్ల రవీందర్, క్యాతరాజు లింగమూర్తి, క్యాతరాజు రమేష్, ఏలేటి శివారెడ్డి, నీల రాజు, ఎర్రబెల్లి కోటేశ్వర్ రావు, పడిదల ప్రకాష్ రావు, రొంటాల సంపత్, మంగళపల్లి శ్రీనివాస్, బత్తిని భాస్కర్ గౌడ్, గుర్రపు రాజిరెడ్డి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు సరైన మార్గదర్శకత్వం అందించడం పోలీస్ శాఖ సామాజిక బాధ్యత





(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 31, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

నిరుద్యోగ యువతకు సరైన మార్గదర్శకత్వం అందించడం పోలీస్ శాఖ సామాజిక బాధ్యతలో ఒక భాగమని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. పోలీస్ ఉద్యోగాలను లక్ష్యంగా చేసుకుని పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ప్రీ-రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా శనివారం గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ఆడిటోరియంలో 250 మంది అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య హాజరై అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. పోలీస్ ఉద్యోగాలను సాధించాలనే లక్ష్యంతో ఉన్న యువతపై ఆర్థిక భారం పడకుండా నాణ్యమైన శిక్షణ అందించాలనే సంకల్పంతో ఉచిత ప్రీ-రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ 60 రోజుల శిక్షణను అభ్యర్థులు ఒక విలువైన అవకాశంగా భావించి , ప్రతిరోజూ క్రమం తప్పకుండా తరగతులకు హాజరయరని , అధ్యాపకులు అందించే సూచనలు పాటిస్తూ కష్టపడి చదవడంతో పాటు , నేర్చుకున్న అంశాలను ప్రతిరోజూ పునశ్చరణ చేసుకోవాలని తెలిపారు.తమలోని బలహీనతలను గుర్తించి వాటిని అధిగమించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. పోలీస్ ఉద్యోగం సాధించాలనే స్పష్టమైన లక్ష్యంతో క్రమశిక్షణ , పట్టుదల , నిరంతర శ్రమతో ముందుకు సాగితే విజయం తప్పకుండా సాధించవచ్చని అభ్యర్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. తెలంగాణ పోలీస్ శాఖలో కానిస్టేబుల్ , సబ్-ఇన్స్పెక్టర్ తదితర ఉద్యోగాలను సాధించాలనే లక్ష్యంతో ఉన్న నిరుద్యోగ యువతకు నాణ్యమైన శిక్షణ , సరైన మార్గదర్శకత్వం అందించి , పోటీ పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కొనేలా వారిని తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో పోలీస్ శాఖ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. 60 రోజుల పాటు ఉచిత శిక్షణ, ఈ ప్రీ-రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమం 60 రోజుల పాటు కొనసాగనుంది. హైదరాబాద్‌కు చెందిన భాగ్య కిరణ్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు , నిపుణులచే అభ్యర్థులకు శిక్షణ అందిస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ఆడిటోరియంలో తరగతులు నిర్వహిస్తున్నారు. పోటీ పరీక్షలకు సమగ్ర మార్గదర్శకత్వం శిక్షణలో భాగంగా పోలీస్ రిక్రూట్‌మెంట్ పోటీ పరీక్షలకు అవసరమైన వివిధ అంశాలపై అభ్యర్థులకు సమగ్ర అవగాహన కల్పిస్తున్నారు. ప్రశ్నలను వేగంగా , కచ్చితంగా పరిష్కరించే విధానం , సమయపాలన, పరీక్షా సరళి , ముఖ్యమైన అంశాలపై ప్రత్యేక దృష్టి తదితర విషయాల్లో నిపుణులచే మార్గదర్శకత్వం అందిస్తున్నారు. అంతేకాకుండా అభ్యర్థుల్లో పోటీ పరీక్షల పట్ల ఉన్న భయాన్ని తొలగించి , ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు నిరంతర సాధన ద్వారా మెరుగైన ఫలితాలు సాధించేలా శిక్షణ ఇస్తున్నారు. క్రమశిక్షణ , పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) ఎన్. శుభం ప్రకాష్, నిజామాబాద్ సీటీసీ ఏసీపీలు ప్రకాష్ యాదవ్, రాజశేఖర్ , అధ్యాపక బృందం, శిక్షణ పొందుతున్న విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

నాచారంలో ఎంఎల్‌సీ ఓటరు నమోదు కేంద్రాన్ని సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నాచారం, అక్టోబర్ 31 (మన మీ వార్త):



నాచారం డివిజన్‌లో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేడల మల్లికార్జున్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు



కేంద్రాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించి, నమోదు కోసం వచ్చిన పట్టభద్రులతో మాట్లాడారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల ఓటు హక్కు ఎంతో కీలకమని, ఎవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా ప్రతి ఒక్కరూ ముందస్తుగా నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే ఓటరు నమోదు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తున్న మెడల మల్లికార్జున్ గౌడ్ మరియు నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్ స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పట్టభద్రులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ లో రాష్ట్రీయ ఏక్తా దివస్

(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 31, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



రాష్ట్రీయ ఏక్తా దివస్ ను పురస్కరించుకుని శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ప్రతిజ్ఞ చేశారు. నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, నగర మేయర్ కే.ఉమారాణి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు తదితరులు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం, అధికారులు, సిబ్బందిచే జిల్లా రెవెన్యూ అధికారిణి గీత ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడడానికి అంకితభావంతో కృషి చేస్తానని, తోటి వారందరిలో ఈ భావనను పెంపొందించేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తానని, సర్దార్ వల్లభాయ్ పటేల్ దార్శనికతతో దేశానికి సమకూరిన అంతర్గత భద్రతను పటిష్టపరిచేందుకు తోడ్పాటును అందిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాయక్ నగర్ బంజారా కాలనీలో నూతన విద్యుత్ స్తంభాలు, వీధి దీపాల ఏర్పాటు

కాప్రా, అక్టోబర్ 31:(వార్త ప్రతినిధి)



ఉప్పల్ నియోజకవర్గం, కాప్రా డివిజన్ పరిధిలోని నాయక్ నగర్ బంజారా కాలనీలో నూతన విద్యుత్ స్తంభాలు మరియు వీధి దీపాల ఏర్పాటు పనులు పూర్తయ్యాయి. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మరియు కాప్రా డివిజన్ మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి సహకారంతో ఈ పనులు చేపట్టినట్లు మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు విఠల్ నాయక్ తెలిపారు.
గత కొంతకాలంగా వెలగని వీధి దీపాలు, శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తన దృష్టికి తీసుకురావడంతో, వెంటనే కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరిగిందని ఆయన అన్నారు. నిన్న రాత్రి కురిసిన ఈదురు గాలులతో తెగిపడిన విద్యుత్ తీగను కూడా సిబ్బంది వెంటనే మరమ్మతు చేశారని తెలిపారు. సమస్యను పరిష్కరించిన నాయకులకు బంజారా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు శ్రీహరి, నాయకులు జి. సత్యనారాయణ, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీమతి పార్వతి, వాల్య నాయక్, రమేష్, రవి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎంటి నగర్‌లో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రత్యేక క్యాంప

- అర్హులైన పట్టభద్రులందరూ గడువులోగా నమోదు చేసుకోవాలి: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్

నాచారం, అక్టోబర్ 31 (మన మీ వార్త):



హెచ్ఎంటి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపును నిర్వహించారు. కాంక్రీట్ ప్లాజా అపార్ట్‌మెంట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ క్యాంపులో పలువురు పట్టభద్రులు తమ ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సాయిజెన్ శేఖర్ మాట్లాడుతూ, పట్టభద్రుల ఓటరు నమోదు చేసుకోవడానికి నవంబర్ 6 చివరి తేదీ కావడంతో అర్హత కలిగిన పట్టభద్రులందరూ గడువులోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు ఓటరుగా నమోదు చేసుకోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, ప్రతి పట్టభద్రుడు ఓటరు జాబితాలో తన పేరును నమోదు చేసుకుని ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ గ్రంథాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 151 వ జయంతి ఉత్సవాలు

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న చందుపట్ల జనార్ధన్ సందేల వెంకన్న

మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి అక్టోబర్ 31





హుజురాబాద్ పట్టణంలోని స్థానిక గ్రంథాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి ఉత్సవ సందర్భంగా గ్రంథాలయ కృషీవలుడు తిరునగరి రమేష్ గ్రంథాలయ అధికారిని విప్ప పద్మ ఆధ్వర్యంలో వల్లభాయ్ పటేల్ చిత్రపటాన్ని పూలమాలతో సత్కరించి జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ అధ్యక్షుడు సందేల వెంకన్న మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఈ దేశానికి చేసిన సేవలు భారత ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉంటాయని ఈ సందర్భంగా అతని సేవలను కొనియాడినారు భారత స్వాతంత్ర ఉద్యమంలో తన చిన్ననాటనే పాల్గొని గొప్ప స్వాతంత్ర సమరయోధునిగా దేశభక్తిని చాటుకొనడమే కాకుండా దేశ స్వాతంత్ర్యం కొరకు తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని పేర్కొన్నారు భారత దేశానికి స్వాతంత్రము సిద్ధించిన తరువాత భారత ఉప ప్రధానిగా హోం శాఖను నిర్వహిస్తున్న సర్దార్ వల్లభాయ్ పటేల్ సంస్థానాల రూపంలో ముక్కలుగా విడిపోయి చిన్నాభిన్నంగా ఉన్నటువంటి దేశాన్ని ఇండియన్ యూనియన్ గా తీర్చిదిద్దడానికి ఆనాడు ఉన్నటువంటి 560 సంస్థానాలను హైదరాబాద్ తో పాటు భారతదేశంలో తన ఉక్కు సంకల్పంతో విలీనం చేసినటువంటి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అన్నారు అతని సేవలను గుర్తించి భారత ప్రభుత్వము 1991 వ సంవత్సరంలో భారతరత్న అవార్డును ప్రకటించడమే కాకుండా గుజరాత్ రాష్ట్రంలో ప్రపంచంలోనే అతి గొప్ప నైనా స్టాచు అఫ్ నేషన్ నిర్మించడంతోపాటు అతని జన్మదినాన్ని జాతీయ ఐక్యత దినంగా ప్రకటించడం అతని యొక్క గొప్పతనానికి నిదర్శనమని అభిప్రాయపడినారు సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలను ఆదర్శంగా తీసుకొని రేపటి భావి భారత పౌరులను ఆదర్శంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్క భారతీయుడు దేశభక్తిని చాటాలని ఆకాంక్షించినారు ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్ ఉపాధ్యక్షుడు కొలిపాక క్రాంతి కుమార్ తాటిపాముల కనకయ్య దొంత హరికిషన్ గంగిశెట్టి జగదీశ్వర్ గాజర్ల బుచ్చిరాజం శ్రీపాద వెంకటేష్ జి వెంకటయ్య జె అనిల్ కొలిపాక రంగయ్య ఎం జ్యోతి బుర్రి శేఖర్ జె సత్యనారాయణ గాదె శ్రీనివాస్ చీకోటి రమేష్ కే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నగర్ లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

- రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో 75 యూనిట్ల రక్తదానం

జవహర్ నగర్, అక్టోబర్ 31: (వార్త ప్రతినిధి)





దేశ రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, పోలీస్ అమరవీరుల దినోత్సవం ముగింపు సందర్భంగా జవహర్ నగర్ డివిజన్ లో ఘనంగా రక్తదాన శిబిరం నిర్వహించారు.
అంబేద్కర్ నగర్ లోని రోజ్ ఫంక్షన్ హాల్ లో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. జవహర్ నగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్, కీసర, శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ల సిబ్బంది, స్థానిక యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పోలీసుల త్యాగం మరువలేనిది - ఏసీపీ చక్రపాణి

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జవహర్ నగర్ డివిజన్ ఏసీపీ చక్రపాణి మాట్లాడుతూ... దేశ సరిహద్దుల్లో సైనికులు, దేశ అంతర్గత భద్రత కోసం పోలీసులు నిరంతరం ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. అమరవీరులైన పోలీసుల కుటుంబాలకు అండగా ఉండటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వారి త్యాగాన్ని ఈ తరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేయడం ద్వారా మరొకరి ప్రాణాన్ని కాపాడటం కంటే గొప్ప సేవ లేదని ఆయన అన్నారు.

75 యూనిట్ల రక్తదానం - యువత ఉత్సాహం

ఈ రక్తదాన శిబిరంలో యువత చూపిన ఉత్సాహం అభినందనీయమని ఇన్స్పెక్టర్లు తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగిన ఈ శిబిరంలో మొత్తం 75 యూనిట్ల రక్తం సేకరించినట్లు రెడ్ క్రాస్ సొసైటీ ఇంచార్జ్ రామకృష్ణ తెలిపారు. సేకరించిన రక్తాన్ని అవసరమైన పేద రోగులకు, తలసేమియా బాధితులకు అందజేస్తామని ఆయన పేర్కొన్నారు.రక్తదానం చేసిన యువతను, సహకరించిన ప్రతి ఒక్కరినీ నిర్వాహకులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ ఇన్స్పెక్టర్ సైదులు, కీసర ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి, శామీర్ పేట్ ఇన్స్పెక్టర్ నరసింహారెడ్డి, ఆయా పోలీస్ స్టేషన్ల అడ్మిన్ ఎస్ఐలు, సిబ్బంది, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాషాయపు నీడలో... కాగడై వెలిగిన గుండా మణికుమార్

- బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకం

- చిట్యాల మండల కేంద్రంలో కాషాయపు సైనికుల సంబరాలు

చిట్యాల అక్టోబర్ 31 (మీవార్త)

ఊహ తెలిసినప్పటి నుండి కాషాయపు జెండా నీడలో పనిచేస్తూ..కాగడై వెలిగిన గుండా మణికుమార్ కు భారతీయ జనతా యువ మోర్చాలో కీలక పదవి దక్కింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన గుండా మణికుమార్ చిన్నప్పటినుండే ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని పునికి పుచ్చుకొని..అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో సభ్యత్వం పొంది..విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన గుండా మణికుమార్ విద్యార్థి, యువకులలో దేశభక్తి భావాలను పెంపొందిస్తూ..యువతను సన్మార్గంలో నడిపించే విధంగా ప్రేరేపిస్తూ..యువతను జాతీయ భావాల వైపు నడిపించే విధంగా విశేష కృషిచేసిన మణికుమార్..చిట్యాల మండలంలో హిందూ భావజాలాన్ని వ్యాప్తి చేయడంలో ఆయన చేసిన విశేష కృషిని గుర్తించిన భారతీయ జనతా పార్టీ అధిష్టానం ఆయన సేవలను మరింతగా ఉపయోగించుకునేందుకు ఆయనకు భారతీయ జనతా యువమోర్చా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీలో కీలక బాధ్యతను అప్పగించింది. బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆయనకు



పదవి బాధ్యతలను అప్పగించడంతో చిట్యాల మండల కేంద్రంలో కాషాయ సైనికులు సంబరాలను చేసుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన గుండా మణికుమార్ మాట్లాడారు. తనపై నమ్మకంతో ఈ బృహత్తరమైన బాధ్యతలను అప్పగించిన భారతీయ జనతా పార్టీ అధిష్టానానికి, రాష్ట్ర నాయకులు చందుపట్ల కీర్తి రెడ్డి సత్యపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నిషిధర్ రెడ్డి నాగపురి రాజమౌళి గౌడ్, బిజెపి చిట్యాల మండలం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుర్ర వెంకటేష్ గౌడ్, మైదం శ్రీకాంత్ లకు కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనపై పార్టీ పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం పార్టీ పటిష్టత కోసం సేవ చేస్తానని తెలిపారు.

ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం : చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్

చిలుకా నగర్ అక్టోబర్ 31 (మన మీ వార్త):



దేశ ఐక్యత, అభివృద్ధిలో ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయమని చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ అన్నారు. డివిజన్ పరిధిలోని ఇందిరాగాంధీ బొమ్మ వద్ద డివిజన్ అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రధానిగా ఎన్నో కీలక నిర్ణయాలతో దేశ అభివృద్ధిలో కీలకంగా మారిన గొప్ప నాయకురాలు ఇందిరాగాంధీ అని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్, మరియు ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అమరేశ్వరి ,బిసి సెల్ అధ్యక్షుడు దుండగల శంకర్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంచర్ల బలరాం, పల్నాటి డేవిడ్ ,బి ఎం కిరణ్ ,కూరెల్లి యాదగిరి, కొండ్ర రాములు, జోగు సుదర్శన్, నరేష్ మహిళా నాయకురాలు శోభ, సుమలత, రంగమ్మ, సమత కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి వేడుకలు.

మన మీ వార్త అక్టోబర్ 31 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ 151,వ జయంతి, జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారిని నాగలక్ష్మి, జిల్లా అధికారులతో కలిసి శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం కార్యక్రమానికి హాజరైన ఉద్యోగులు, ప్రజలతో జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయించిన అదనపు కలెక్టర్అనిల్ కుమార్.ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ముఖ్య ప్రణాళిక అధికారి, శ్రీనివాసరావు, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, ఇంటర్మీడియట్ అధికారి మదర్, ఏజిసి శ్రీరాములు, విద్యుత్ ఎడి,హీరోలాల్, ఉపాధి కల్పన అధికారి రజిత, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు రాజేష్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, కలెక్టరేట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సర్కార్‌కు పట్టభద్రులు గుణపాఠం చెప్పాలి..

- మూడేళ్ల పాలనలో తెలంగాణను సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్..
- ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేసింది..
- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే..

నవంబర్ 1,1,11,2026

పరకాల ప్రతినిధి మన మీ వార్త

హనంకొండ జిల్లా పరకాల: తెలంగాణలో త్వరలో జరగనున్న వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలకు అద్దం పట్టే ఎన్నికలని, మూడేళ్ల కాంగ్రెస్ పాలనకు పట్టభద్రులు తమ ఓటుతో గట్టిగా బుద్ధి చెప్పాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు.

శనివారం పరకాల మండలం నాగారం గ్రామంలో, పరకాల పట్టణంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియపై వేర్వేరుగా నిర్వహించిన సమీక్షా సమావేశాల్లో పార్టీ ఇంచార్జి సాంబారి సమ్మారావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాలు, వార్డుల వారీగా ఓటరు నమోదు పురోగతిని సమీక్షించి, నమోదు ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను నాయకులు, కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. ఆరేళ్లకోసారి వచ్చే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను గుర్తించి ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. ఎన్నికల ముందు 420 హామీలు, ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు ఒక్కో హామీకి ఒక్కో సాకు చెబుతూ ప్రజలను మోసం చేస్తోందని మండిపడ్డారు.

సాగునీరు అందించలేని చేతగానితనానికి ఎల్‌నినోను సాకుగా చూపించడం సిగ్గుచేటు. ప్రకృతి వైపరీత్యాలను సైతం రాజకీయ సాకులుగా మార్చుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలించే చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఒకవైపు ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులు నీటితో కళకళలాడుతుంటే, తెలంగాణ ప్రాజెక్టులు నీరు లేక వెలవెలబోతున్నాయని, కాలువలు ఎండిపోయి రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం, దేవాదుల వంటి సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రైతులకు నీరందించే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు.

కేసీఆర్ హయాంలో పచ్చగా కళకళలాడిన తెలంగాణ.. నేడు కాంగ్రెస్ పాలనలో కరువు కాటకాలతో అల్లాడుతోంది.లి రైతులకు భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వం వారిని ఆందోళనలోకి నెట్టిందని అన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన బీఆర్ఎస్ పాలనకు, హామీలు అమలు చేయలేని కాంగ్రెస్ పాలనకు మధ్య ఉన్న తేడాను పట్టభద్రులు స్పష్టంగా గమనించాలని సూచించారు.

దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఎదుర్కొంటున్న రాజకీయ పరాజయాలే ఆ పార్టీపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు నిదర్శనమని, తెలంగాణలోనూ కాంగ్రెస్ పతనం ప్రారంభమైందని అన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టభద్రులు తమ నిరసనను తెలియజేయాలని పిలుపునిచ్చారు. రాకేష్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కోరారు.

సాంబారి సమ్మారావు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని సూచించారు. గ్రామాలు, వార్డుల వారీగా పట్టభద్రులను గుర్తించి, గతంలో ఓటరుగా నమోదైన వారు సైతం తాజా నిబంధనల ప్రకారం తిరిగి నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

- విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలనతో ఉన్నత లక్ష్యాలను సాధించాలి

మన మీ వార్త అక్టోబర్ 31వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

వరంగల్‌లోని సీకేఎం కళాశాలలో శనివారం నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బీసీ సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు పుష్పలత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాల, హాస్టల్‌లో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, ఇతర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని కళాశాల యాజమాన్యానికి సూచించారు. హాస్టల్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కళాశాలలో ఫిర్యాదుల పెట్టె (కంప్లైంట్ బాక్స్) ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుతం స్టూడెంట్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ హాస్టల్‌ను బీసీ విద్యార్థినుల సంఖ్య అధికంగా ఉన్నందున, హాస్టల్‌ను బీసీ సంక్షేమ శాఖ



పరిధిలోకి తీసుకువచ్చేందుకు (టేకోవర్ చేసేందుకు) ప్రతిపాదనలు రూపొందించి సంబంధిత శాఖకు పంపించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించిన కలెక్టర్.. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.
హాస్టల్ విద్యార్థులతో కమిటీ ఏర్పాటు చేసి, వారికి నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
కళాశాల అధ్యాపకులు హాస్టల్ విద్యార్థుల బాధ్యతను తీసుకొని వారి బాగోగులను పర్యవేక్షించాలని తెలిపారు.



విద్యార్థినులు పట్టుదలతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా నిలవాలని ఆకాంక్షించారు.
తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఆశయాలను నెరవేర్చేలా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో సీకేఎం కళాశాల ప్రిన్సిపాల్ పోచయ్య, అసోసియేట్ ప్రొఫెసర్ వరప్రసాద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పురోగతితో పాటు పారిశుద్ధ్య నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి: కమిషనర్ టి. వెంకన్న

మన మీ వార్త అక్టోబర్ 31 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా, నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు. శనివారం



29వ డివిజన్ రామన్నపేటలోని కమ్యూనిటీ హాల్, 30వ డివిజన్ బాలసముద్రం, 58, 59వ డివిజన్ల పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ, ఇందిరానగర్, ఎక్సైజ్ కాలనీతో పాటు 55వ డివిజన్ భీమారం ప్రాంతాల్లో పర్యటించి నిర్మించిన రోడ్లు, డ్రైన్లు, కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలించారు. నిర్మాణాల్లో నాణ్యతా లోపాలకు తావులేకుండా, ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగేలా పనులు చేపట్టాలని, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా డివిజన్ 29 రామన్నపేటలో పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించి, ప్రతి ఇంటి నుంచి స్వచ్ఛ ఆటోల ద్వారా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని ఆదేశించారు. రహదారులపై చెత్త పేరుకుపోకుండా, చెత్త నిల్వ కేంద్రాలు (గార్బేజ్ పాయింట్లు) ఏర్పడకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని పారిశుద్ధ్య సిబ్బందికి సూచించారు. కమిషనర్ వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

హనుమకొండ ఏకత్వానికి ప్రతిరూపమే జాతీయ ఐక్యతా దినోత్సవం

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

మన మీ వార్త అక్టోబర్ 31 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ జయంతి వేడుకలు
సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ రవి
జాతీయ ఐక్యతా దినోత్సవం



సందర్భంగా ప్రతిజ్ఞ
దేశ ప్రజలందరి ఏకత్వానికి ప్రతిరూపమే జాతీయ ఐక్యతా దినోత్సవం అని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో దేశ తొలి ఉప ప్రధానమంత్రి, భారత దేశ ఉక్కుమనిషి, స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ ఎన్. రవి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... దేశ సమైక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. జాతీయ ఐక్యతా స్ఫూర్తిని పెంపొందిస్తూ దేశ సమగ్రతను పరిరక్షించేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు. అనంతరం జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) సందర్భంగా దేశ సమైక్యత, సమగ్రత, భద్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, కలెక్టరేట్ పరిపాలనాధికారి గౌరీ శంకర్, తహసీల్దార్లు, ఇతర అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఫోటోలకే పరిమితమైతున్న ప్రభుత్వ కళాకారులు

-ఎల్ నినో పై ప్రజలకు అవగాహన కల్పించడంలో నిర్లక్ష్యం

-శివ్వంపేట మీ వార్త ప్రతినిధి అక్టోబర్ (31):ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించినప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం ఆశించిన స్థాయిలో అమలు కావడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఈ మేరకు జిల్లా కలెక్టర్, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు ప్రభుత్వ కళాకారులకు ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ కొందరు కళాకారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. శుక్రవారం శివ్వంపేట మండల పరిధిలోని మగ్ధంపూర్ గ్రామంలో ప్రజలకు ఎల్‌నినో ప్రభావంపై అవగాహన కల్పించాల్సి ఉంది.అయితే కళాకారులు మధ్యాహ్నం సమయంలో గ్రామానికి చేరుకునే సరికి ప్రజలు అందుబాటులో లేకపోవడంతో ఎలాంటి అవగాహన కార్యక్రమం నిర్వహించకుండానే ఫొటోలు తీసుకుని వెనుదిరిగినట్లు గ్రామస్తులు తెలిపారు.ప్రజలకు ఉపయోగపడాల్సిన అవగాహన కార్యక్రమాలు కేవలం ఫొటోలకే పరిమితం కావడంపై గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు అధికారులు స్పందించి కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులో ఉండే సమయంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే.

మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి అక్టోబర్ 31



ప్రజలకు వైద్య సేవలు అందించే బాధ్యతాయుతమైన వృత్తిలో ఉన్న అధికారులు, సిబ్బంది తమ విధులను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శనివారం కరీంనగర్



జిల్లా హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆమె ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని వార్డులను పరిశీలించి, రోగులకు ఆసుపత్రిలో అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి వార్డుకు వెళ్లి అక్కడ ఉన్న సౌకర్యాలు, సౌకర్యాల గురించి సూపరిండెంట్ డాక్టర్ రవీందర్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు అసిస్టెంట్ కలెక్టర్ హరి ప్రసాద్, హుజురాబాద్ ఆర్డీవో జల కుమారి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ హఫీయోద్దీన్ ఖాన్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రభుదాస్, తాసిల్దార్ జక్కని నరేందర్, కమిషనర్ బి కిషన్, కౌన్సిలర్ కోయల్ కార్ భారతి, తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

- రూ.40 వేల నగదు, బంగారం, వెండి పట్టీలు అగ్నికి ఆహుతి
- ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబం వేడుకోలు



భూపాలపల్లి అక్టోబర్ 31 (మీవార్త)

మొగుళ్లపల్లి మండలంలోని చింతలపల్లి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా బుస్సా తిరుపతికి చెందిన ఇల్లు పూర్తిగా దగ్ధమై తీవ్ర ఆస్తి నష్టం సంభవించింది. అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో ఇంట్లోని సామగ్రి మొత్తం అగ్నికి ఆహుతైంది. ఈ ప్రమాదంలో ఇంట్లో భద్రపరిచిన రూ. 40 వేల నగదు పూర్తిగా కాలిపోయింది. అలాగే అగ్ని వేడికి సుమారు అర్ధ తులం బంగారం కరిగి బూడిదలో కలిసిపోయింది. అదే విధంగా సుమారు 10 తులాల వెండి పట్టీలు కూడా మంటల్లో కాలిపోయినట్లు బాధితులు తెలిపారు. మంటలు వేగంగా వ్యాపించడంతో ఇల్లు పూర్తిగా కాలిపోయి, బాధిత కుటుంబం కట్టుబట్టలతో మాత్రమే మిగిలిన దయనీయ పరిస్థితి నెలకొంది. ఒక్కసారిగా జరిగిన ఈ ప్రమాదంతో కుటుంబం తీవ్ర ఆవేదనకు గురైంది. ప్రమాదం విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆర్ఐ శివరామకృష్ణ, లైన్‌మెన్ అనిల్ తదితరులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో తమ కుటుంబం తీవ్రంగా నష్టపోయిందని, ప్రభుత్వం స్పందించి తక్షణమే ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బాధితుడు బుస్సా తిరుపతి వేడుకున్నారు.

జవహర్ నగర్ లో ఘనంగా AITUC 107వ వార్షికోత్సవం



జవహర్ నగర్, అక్టోబర్ 31:(వార్త ప్రతినిధి)

ఏఐటియుసి ఆవిర్భవించి 107 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జవహర్ నగర్ ఏఐటియుసి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కాప్రా మండల అధ్యక్షుడు అంబాల ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం, సంక్షేమం కోసం ఏఐటియుసి నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. ఆ చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకులు వెంకటాచారి, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు సోమాచారి, మహిళా సమాఖ్య కాప్రా మండల అధ్యక్షురాలు కోదాస్ జయమ్మ, టి.మాధవి, డప్పు ప్రకాష్, ఆటో యూనియన్ నాయకులు యాదగిరి, మహేష్, రాజు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవంబర్ 1,11,20262 2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త

భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండల కేంద్రంలో ఈరోజు భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ ప్రధానిగా ఆమె తీసుకున్న నిర్ణయాలు, పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలు దేశ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయని అన్నారు.
దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ఇందిరా గాంధీ ఆశయాలను, సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక సర్పంచులు,మండల అధ్యక్షుడు,ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చలో ఢిల్లీకి కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ రఫీక్

-- ఓటు హక్కు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణే లక్ష్యం





రామంతాపూర్, అక్టోబర్ 31 (మనం మీ వార్త):

ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, రాజ్యాంగం కల్పించిన హక్కుల సంరక్షణ, ఓటు హక్కు ప్రాధాన్యతను చాటిచెప్పే లక్ష్యంతో నిర్వహిస్తున్న చలో ఢిల్లీ నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, రామంతాపూర్ డివిజన్‌కు చెందిన మహమ్మద్ రఫీక్ ఢిల్లీకి పయనమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి పౌరుడి ఓటు హక్కును, రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల గొంతుకను దేశ రాజధానిలో వినిపించడంతో పాటు, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడం, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడటం ఈ నిరసన కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ప్రజల హక్కుల పరిరక్షణ కోసం జరిగే ఉద్యమాల్లో భాగస్వామ్యం కావడం తన బాధ్యతగా భావిస్తున్నానని మహమ్మద్ రఫీక్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించి రాజ్యాంగ విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు.

ఆర్ఓఎఫ్ఆర్ అమలుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మన మీ వార్త అక్టోబర్ 31వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

జిల్లాలో అటవీ హక్కుల గుర్తింపు చట్టం (ఆర్ఓఎఫ్ఆర్) అమలుకు సంబంధించి చేపడుతున్న చర్యలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్షించారు.
జిల్లా కలెక్టరేట్‌లో శనివారం





నిర్వహించిన ఆర్ఓఎఫ్ఆర్ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో జిల్లా అటవీ అధికారి (డీఎఫ్ఓ) నిఖిల, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వాత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్ తదితర అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. రైతులు బోర్‌వెల్ డ్రిల్లింగ్ అనుమతుల కోసం సమర్పించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.
ఈ సమీక్ష లో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి,జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నారాయణ రెడ్డి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

దేశ ఐక్యత, సమగ్రత, భద్రత పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





మన మీ వార్త అక్టోబర్ 31 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలు, స్ఫూర్తితో దేశ ఐక్యత, సమగ్రత, భద్రత పరిరక్షణకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ సమైక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు, కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.
అనంతరం జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) సందర్భంగా దేశ సమైక్యత, సమగ్రత, భద్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్,కలెక్టరేట్ ఏ.ఓ శ్రవణ్ కుమార్,కలెక్టరేట్ సెక్షన్ సూపరిండెంట్లు ,సంబంధిత అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

సిఇసి జ్ఞానేష్ కుమార్ ను అరెస్ట్ చేయాలి

"సర్" ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి

- ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్ష,కార్యదర్శి హరీష్ ,ఎండి అన్వర్.

బోడుప్పల్ సర్కిల్ అక్టోబర్ 31 (మన మీ వార్త)

ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని దేశంలో 13 కోట్ల ఓట్ల తొలగింపునకు కారణమైన భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను అరెస్టు చేయాలని, "సర్" ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి,జిల్లా ఆధ్వర్యంలో స్థానిక ఉప్పల్ డిపో వద్ద నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు, హరీష్, ఎండి అన్వర్ లు మాట్లాడుతూ... కేంద్రం లో ఉన్న బిజెపి ప్రభుత్వం సిఇసి జ్ఞానేష్ కుమార్ ను అడ్డు పెట్టుకొని దాదాపు 13 కోట్ల ఓట్లను తొలగించడం జరిగింది. 2023 లో చట్టాలను సవరించి సిఇసి జ్ఞానేష్ కుమార్ పై పదవీ అనంతరం కూడా ఎట్లాంటి క్రిమినల్, సివిల్ దావా వేయడానికి వీలులేకుండా మరియు విచారణ లేకుండా చేసి ప్రణాళిక ప్రకారం ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను తీసీవేసే కుట్రలు చేసిందని, రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 14 సమానత్వపు హక్కును, ఆర్టికల్ 326 ఓటును కలిగి ఉండే హక్కు కేంద్ర ప్రభుత్వం సర్ ప్రక్రియ ద్వారా కాలరాస్తుందని,తెలంగాణ లో ఇప్పటికే 53 లక్షల ఓట్లను అక్రమంగా తొలగించారని, ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను తొలగించడం ద్వారా బిజెపి, ఆరెస్సెస్ లు దేశంలో రెండు రకాల పౌరసత్వాలను తీసురావాలని కుట్రలు చేస్తున్నారని అన్నారు.



"సర్" ప్రక్రియకు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలకు సమాధానం చెప్పలేక బయపడి "జంతర్ మంతర్" ను ఎత్తివేయడాన్ని, ఆర్టికల్ 19 ఫ్రీడం ఆఫ్ స్పీచ్,సమావేశాన్ని ఏర్పాటు చేసుకునే హక్కును హరిండాన్ని తీవ్రంగా ఖండిస్తూ దేశమే ఒక జంతర్ మంతర్ గా ఏర్పడి ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.
సర్ ప్రక్రియ వల్ల జరుగుతున్న మోసాల పట్ల చైతన్యం చేస్తూ పోరాటాలను గ్రామాలకు విస్తరించి జ్ఞానేష్ కుమార్ ని అరెస్టు చేసి,ఓట్ల చోరి పై న్యాయ విచారణ జరిపించేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, జిల్లా నాయకులు, కృష్ణ, శ్రీకాంత్, రామ్ చరణ్, అభిషేక్, శివమణి, నిఖిల్, అరవింద్, శీను, తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్లలో ఘనంగా ఇందిరాగాంధీ 42వ వర్ధంతి, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

టేకుమట్ల అక్టోబర్ 31 (మన మీ వార్త)

టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు స్వర్గీయ భారత మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 42వ వర్ధంతి వేడుకలను శనివారం రోజున మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. హరిత విప్లవం, బ్యాంకుల జాతీయీకరణ, 20 సూత్రాల కార్యక్రమం వంటి పలు కీలక నిర్ణయాల ద్వారా దేశ అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి కృషి చేశారని గుర్తుచేశారు. ఆమె ధైర్యసాహసాలు, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.అనంతరం భారత ఉక్కు మనిషి, దేశ తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను కూడా ఘనంగా నిర్వహించారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆయన చేసిన కృషి, సంస్థానాల విలీనంలో పోషించిన చారిత్రక పాత్ర దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని నాయకులు పేర్కొన్నారు. ఆయన



ఆశయాలు, సేవలు నేటి తరానికి ఆదర్శమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట గట్టయ్య, బీసీ సెల్ అధ్యక్షులు తోడేటి కుమార్, బండ రఘుత్తం రెడ్డి, వంగ నరేష్, ఎలవేన రాజేందర్ అంబాల రమేష్, వరికల కిష్టారావు బొల్లు సర్వోత్తమ్ రెడ్డి సర్పంచులు కూర వెంకట్ రాజిరెడ్డి, కుర్రె మల్లయ్య, గునిగంటి మహేందర్, పొన్నం సాంబయ్య మరియు ఉప సర్పంచ్ కౌడగాని నవీన్, గీసా రాజనర్సు, మండల నాయకులు, పొన్నామనేని ప్రవీణ్ రావు, కొమరాజు కుమార్, మచ్చగిరి సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

ములుగు జిల్లా ప్రజలకు కలెక్టర్ సందేశం.

- నీటిని పొదుపుగా వినియోగించాలి.
- తాగునీటి అవసరాలకు ప్రాధాన్యమివ్వాలి.

మన మీ వార్త అక్టోబర్ 31 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

యాసంగి సాగుకు ముందు నీటి లభ్యతపై అధికారులను సంప్రదించాలి. జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో అందుబాటులో ఉన్న జలవనరులను జాగ్రత్తగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు ప్రజలకు సూచించారు.
రానున్న వేసవి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి నీటి చుక్కను పొదుపు చేయాలని కోరారు.
జిల్లాలో వానాకాలం పంటలకు రామప్ప సరస్సు ద్వారా 5,180 ఎకరాలు, లక్నవరం సరస్సు ద్వారా 4,500 ఎకరాలు, పాలెంవాగు ప్రాజెక్టు ద్వారా 7,500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించినట్లు తెలిపారు.
కన్నాయిగూడెం మండలం గంగారం గ్రామంలోని దేవాదుల పంపుహౌస్ ద్వారా జూలై 2026 నుంచి ఇప్పటివరకు సుమారు 16.50 టీఎంసీల నీటిని ఎత్తిపోసి, ఎత్తైన ప్రాంతాల సాగు, తాగునీటి అవసరాలకు మళ్లించినట్లు పేర్కొన్నారు. ఇకపై నీటి ఎత్తిపోతలు గోదావరిలో నీటి లభ్యతపై ఆధారపడి ఉంటాయని వివరించారు.
ప్రాజెక్టు కట్టల పటిష్టత, కాలువల నిర్వహణ, తూముల మరమ్మతులను నీటిపారుదల శాఖ అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. సరఫరా చేస్తున్న నీరు



ఆయకట్టు చివరి భూములకు చేరేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.
యాసంగి సాగుపై రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున యాసంగి పంటలకు సాగునీరు విడుదల చేయడం కష్టతరంగా మారిందని కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని పేర్కొన్నారు.
రైతులు ఈ పరిస్థితిని అర్థం చేసుకొని సహకరించాలని కోరారు.
యాసంగి సాగుకు సన్నద్ధమయ్యే ముందు నీటిపారుదల శాఖ అధికారులను సంప్రదించి,
నీటి లభ్యత, విడుదల వివరాలను తెలుసుకోవాలని సూచించారు. దేవాదుల పంపుహౌస్‌ల నిర్వహణను పర్యవేక్షిస్తూ, గోదావరిలో నీటి లభ్యతకు అనుగుణంగా జలాశయాలు, చెరువులను నింపేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రానున్న వేసవిలో ఎత్తైన ప్రాంతాల్లో నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.
ప్రజలు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని కోరారు. పైపులైన్లలో లీకేజీలను గుర్తిస్తే సంబంధిత అధికారులకు తెలియజేయాలని, నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమాచారం కోసం సంప్రదించాల్సిన అధికారులు: యాసంగికి నీటి విడుదల మరియు ఆయకట్టుకు సరఫరా వివరాలు: సాగునీటికి సంబంధించిన సలహాల కోసం స్థానిక సహాయ ఇంజినీర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లను సంప్రదించాలని సూచించారు.
జిల్లా స్థాయిలో కింది అధికారులను సంప్రదించవచ్చని తెలిపారు. బి. అప్పల నాయుడు, జిల్లా నీటిపారుదల అధికారి, ములుగు, ఫోన్: 9704678210
సీహెచ్. శంకరయ్య,కార్యనిర్వాహక ఇంజినీర్, ఏటూరునాగారం, ఫోన్: 9441653031
కె. నారాయణ, కార్యనిర్వాహక ఇంజినీర్, ములుగు, ఫోన్: 9492643623.

ఉద్యోగ విరమణ సహజమే.. సంస్థకు అందించిన సేవలు చిరస్మరణీయం: కమిషనర్ టి. వెంకన్న

మన మీ వార్త అక్టోబర్ 31 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

పదవీ విరమణ పొందిన అదనపు కమిషనర్ జోనా, పారిశుద్ధ్య కార్మికుడు కుమార్‌లకు ఘన సన్మానం
ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని, అయితే విధి నిర్వహణలో అంకితభావంతో అందించిన సేవలు, సంస్థ అభివృద్ధికి చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతాయని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న అన్నారు.
శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో పదవీ విరమణ పొందిన అదనపు కమిషనర్ ఇసాంపల్లి జోనా, పారిశుద్ధ్య కార్మికుడు కుమార్‌లకు జీడబ్ల్యూ ఎంసీ, జె ఏ సి సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్, అధికారులు, సిబ్బంది వారిని శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం కమిషనర్



మాట్లాడుతూ, మున్సిపల్ శాఖలో వివిధ హోదాల్లో సుమారు 44 సంవత్సరాల పాటు సేవలందించిన జోనా అనుభవం, అంకితభావం అభినందనీయమన్నారు. ఉద్యోగ జీవితంలో ఎన్నో బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఉన్నత స్థాయికి ఎదగడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. అదేవిధంగా పారిశుద్ధ్య నిర్వహణలో క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది సేవలు కూడా నగర ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రతకు ఎంతో కీలకమని, ప్రతి ఉద్యోగి కృషి సంస్థకు విలువైనదేనని అన్నారు.
ఉద్యోగ విరమణ అనేది బాధ్యతల నుంచి విరామమే తప్ప, జీవితంలో కొత్త అధ్యాయానికి ప్రారంభమని పేర్కొంటూ, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో గడపాలని, సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, సిటీ ప్లానర్ రవీందర్ రెడ్డి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజేశ్వర్ రావు, ఉప కమిషనర్లు సమ్మయ్య, బిర్రు శ్రీను, ప్రసన్న రాణి, జేఏసి సభ్యులు బాకం సంతోష్, సర్జన రాజు వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల పరిరక్షణకు ఏఐటీయూసీ నిరంతర పోరాటం

- సింగరేణి సమస్యలు పరిష్కరించకపోతే నవంబర్ 4న జీఎం కార్యాలయాల ముట్టడి

కాసిపేట, అక్టోబర్ 31:(మన మీ వార్త మండల ప్రతినిధి)

ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) 107వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కాసిపేట రెండో గనిపై ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు జెండా ఆవిష్కరించారు. సమావేశానికి గొల్ల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, ఎస్సీడబ్ల్యూయూ అధ్యక్షుడు కామ్రేడ్ వాసిరెడ్డి సీతారామయ్య జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను, సింగరేణి సంస్థను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం దేశంలో అనేక పోరాటాలు నిర్వహించి, కార్మికులకు హక్కులు సాధించి పెట్టిన తొలి కేంద్ర కార్మిక సంఘం ఏఐటీయూసీ అని గుర్తుచేశారు. 1920 అక్టోబర్ 31న బొంబాయిలోని ఎంపైర్ థియేటర్‌లో ఈ సంఘం ఏర్పాటైందని, లాలా లజపతిరాయ్ తొలి అధ్యక్షుడిగా వ్యవహరించారని తెలిపారు.సింగరేణి సంస్థలో రాష్ట్ర ప్రభుత్వాల రాజకీయ జోక్యం పెరుగుతోందని ఆయన ఆరోపించారు. సింగరేణి బొగ్గు, విద్యుత్తును వినియోగించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం సంస్థకు చెల్లించాల్సిన సుమారు రూ.60 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. నిధుల కొరత కారణంగా కార్మికులకు అవసరమైన రక్షణ



పరికరాలు, ఉత్పత్తికి సంబంధించిన యంత్రాలు సమకూర్చలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.గుర్తింపు సంఘంతో కుదుర్చుకున్న 24 డిమాండ్ల ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని, ప్రతి నెల ఏరియా స్థాయిలో వైద్య మండలి ఏర్పాటు చేసి అర్హులైన కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి మెడికల్ ఇన్వాలిడేషన్ ప్రక్రియ చేపట్టాలని కోరారు. డిపెండెంట్ ఉద్యోగులకు ఐదు, ఆరు నెలలు గడుస్తున్నా ఉద్యోగాలు కల్పించకపోవడం బాధాకరమన్నారు. కార్మికులకు సొంతింటి పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే నవంబర్ 4న సింగరేణి వ్యాప్తంగా అన్ని జీఎం కార్యాలయాల ఎదుట ముట్టడి, ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ ఇన్‌చార్జి చిప్ప నరసయ్య, బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, కొండపల్లి నర్సయ్య, బొద్దుల వెంకటేష్, బొమ్మగంటి సాగర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ కొత్తపెల్లి కృష్ణమాచారి, రత్నం రాయలింగు, రామ్ కొమురయ్య, అంజత్ ఖాన్, దుర్గం ప్రవీణ్, రాకేష్, సతీష్, శివకుమార్, మహమ్మద్ అమీర్, రామకృష్ణ, సురేష్, సురేందర్ గౌడ్, హరీష్, ఎల్లయ్య, పవన్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామిని దర్శించుకున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

- ప్రత్యేక పూజలు నిర్వహించిన గాదె ప్రవీణ్ కుమార్





శివ్వంపేట మీ వార్త ప్రతినిధి అక్టోబర్ (31):

మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల గ్రామ శివారులో ఉన్న చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి దేవాలయాన్ని శనివారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి గాదె ప్రవీణ్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి చేరుకున్న న్యాయమూర్తికి ఆలయ చైర్మన్ ఆంజనేయ శర్మ,ప్రధాన పూజారి దేవదత్త శర్మ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంతంలో ఎలాంటి ప్రకృతి విపత్తులు, ఎల్‌నినో ప్రభావం లేకుండా ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆంజనేయస్వామిని న్యాయమూర్తి ప్రవీణ్ కుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ,న్యాయమూర్తి సుచరిత, ఆలయ చైర్మన్ సారా శ్రీనివాస్,నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జిన్నారం శ్రీనివాస్ గౌడ్,పూజారి ప్రభురాజ్ శర్మ,సీనియర్ న్యాయవాదులు హనుమంత్ రెడ్డి,అంజిరెడ్డి, ఆకుల శ్రీనివాస్,డీఎస్పీ నరేందర్ రెడ్డి,సీఐ వెంకటరాజ గౌడ్,ఎస్సై మధుకర్ రెడ్డి,భక్తులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- నిర్మాణాలు నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలి.. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

కాసిపేట, అక్టోబర్ 31: (మన మీ వార్త మండల ప్రతినిధి)

మండలంలోని గ్రామాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని మండల ప్రత్యేక అధికారి మత నిరటి రాజేశ్వరి అధికారులను, సర్పంచులను ఆదేశించారు. శనివారం కాసిపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆమె అధ్యక్షతన నిర్వహించిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పలు ప్రజా సమస్యలు, అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న గ్రామపంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామ ఐక్య సంఘాల భవనాల పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. భూగర్భ జలాల పెంపునకు నీటి సంరక్షణ పనులు చేపట్టాలని, వర్షపు నీటిని వృథా కాకుండా నిల్వ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు.వికసిత్ భారత్ గ్రామీణ పథకం కింద గ్రామపంచాయతీల్లో చేపట్టాల్సిన మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని అన్నారు. గ్రామాల్లో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని, స్వచ్ఛ భారత్ మిషన్ పనులను నిరంతరం పర్యవేక్షించాలని





సూచించారు. 16వ ఆర్థిక సంఘం నిధులను గ్రామాల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో వినియోగించాలని, గ్రామపంచాయతీల సొంత ఆదాయ వనరులను పెంపొందించుకునేందుకు ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు.గ్రామాల్లో వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టడంతో పాటు కోతుల బెడద నివారణకు తగిన కార్యాచరణ రూపొందించాలని సూచించారు. వీధి దీపాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సమావేశంలో నిర్ణయించారు.అలాగే మండలంలో వివిధ రకాల చేయూత పింఛన్లకు సంబంధించి మొత్తం 596 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు వెల్లడించారు. వీటిలో వితంతు పింఛన్లు 344, ఒంటరి మహిళల పింఛన్లు 79, దివ్యాంగుల పింఛన్లు 166, చేనేత కార్మికుల పింఛన్లు ఒకటి, గీత కార్మికుల పింఛన్లు ఆరు ఉన్నట్లు తెలిపారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద 36 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పున మొత్తం రూ.7.20 లక్షలు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు. వివిధ రకాల పింఛన్లు పొందుతున్న లబ్ధిదారులు మరణించిన సందర్భాల్లో వారి భార్యలకు జీవిత భాగస్వామి కోటా కింద పింఛన్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నంబర్ 566, తేదీ 22-10-2026 ప్రకారం చర్యలు తీసుకోవాలని సమావేశంలో చర్చించారు.ఈ సమావేశంలో ఆత్మ కమిటీ చైర్మన్ రౌతు సత్తయ్య, సింగిల్ విండో చైర్మన్ శంకర్ గౌడ్, ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, ఎంపీవో షేక్ సఫ్దర్ అలీ, ఎంఈవో వెంకటేశ్వరస్వామి, ఎన్.వినయ్, మిషన్ భగీరథ ఏఈఈ, పంచాయతీరాజ్ ఏఈ జగన్, ఏవో చల్ల ప్రభాకర్, ఇరిగేషన్ ఏఈఈ అశోక్, డీటీ అంజయ్య, విద్యుత్ శాఖ ఏఈ కవిత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, ఏపీవో నవీన్ కుమార్, మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు

లక్ష్మణ్ చందా,అక్టోబర్ 31 (మన మీ వార్త)





మండలంలోని చామన్ పెల్లి జెడ్.పి.ఎస్.ఎస్ పాఠశాలలో 17 సంవత్సరాల లోపు బాస్కెట్‌బాల్ డిస్టిక్ లెవెల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లాలోని వివిధ పాఠశాలలో నుండి క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమానికి చామన్ పల్లి సర్పంచ్ లక్ష్మీ సుదర్శన్ , ఉప సర్పంచ్ గంగారెడ్డి, చింతల్ చందా సర్పంచ్ వెంకట్,జిల్లా యువజన క్రీడాధికారి శ్రీకాంతరెడ్డి, నిర్మల్ జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణ చాందా మండల విద్యాధికారి రాజు నాయక్, డిప్యూటీ తహసిల్దార్ బాబులాల్,ఎంపీవో నసీరుద్దీన్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ లక్ష్మన్ రాథోడ్ , చామన్ పల్లి పంచాయతీ కార్యదర్శి గంగాధర్ , పేట అసోసియేషన్ అధ్యక్షుడు అంబాజీ, సత్తయ్య,భూమన్నా టి ఆర్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం ఏ మజీద్ , పాఠశాల సిభంది వివిధ పాఠశాలలు నుండి వచ్చిన పీడీ లు, పి ఈ టి లు పాల్గొన్నారు. సెలక్షన్ కనబరిచిన క్రీడాకారులు జోనల్ స్థాయిలో పాల్గొంటారని ఆర్గనైజేషన్ బండి డేవిడ్ బెన్హర్ తెలిపారు.

జనగామ కస్తూర్బా పాఠశాలలపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలి

- కేజీబీవీల పనితీరును ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలి

- ఎంఈఓలకు జిల్లా కలెక్టర్, డీఈఓ సందీప్ కుమార్ ఝా కీలక ఆదేశాలు

మన మీ వార్త అక్టోబర్ 31 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల (కేజీబీవీ) నిర్వహణ, విద్యార్థినులకు అందుతున్న విద్య, భోజనం, ఆరోగ్యం, పరిశుభ్రత, వసతి సౌకర్యాలు, భద్రతా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు జిల్లా విద్యా శాఖ ప్రత్యేక పర్యవేక్షణ చర్యలు చేపట్టింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి సందీప్ కుమార్ ఝా జిల్లాలోని సంబంధిత మండల విద్యాధికారులకు (ఎంఈఓలకు) శుక్రవారం ప్రత్యేక ఆదేశాల ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రతి మండలంలో ఉన్న కేజీబీవీని సంబంధిత ఎంఈఓ ప్రతిరోజూ ప్రత్యక్షంగా సందర్శించి, పాఠశాల పనితీరును సమగ్రంగా తనిఖీ చేయాలని ఆదేశించారు.

విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి

విద్యార్థినుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ప్రభుత్వం అందించిన ఫౌస్ట్ మ్యాథ్స్, గెట్ ఇట్ రైట్ పుస్తకాల బోధన, ఆంగ్ల భాషా బోధన, అధ్యాయాల వారీగా సిలబస్ పూర్తి, విద్యార్థుల అభ్యసన ఫలితాలను ప్రత్యక్షంగా పరిశీలించాలని సూచించారు. అలాగే అన్ అకాడమీ, ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా వంటి డిజిటల్ విద్యా వేదికల వినియోగం, డిజిటల్ లెర్నింగ్ సౌకర్యాలు, పాఠశాల గ్రంథాలయాల నిర్వహణను పర్యవేక్షించాలని తెలిపారు.



భోజనం, ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యత

విద్యార్థినులకు నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన అల్పాహారం, భోజనం, సాయంత్రం అల్పాహారం, రాత్రి భోజనం అందుతున్నాయా? లేదా? పరిశీలించాలని ఆదేశించారు. కూరగాయలు, నిత్యావసర సరుకుల నిల్వలు, ఆహార నాణ్యత, పరిమాణం, వంటగది పరిశుభ్రతను తనిఖీ చేయాలన్నారు.

విద్యార్థినులకు నిర్వహించే ఆరోగ్య పరీక్షలు, ఏఎన్ఎం సందర్శనలు, రక్తహీనత నివారణ చర్యలు, వ్యక్తిగత పరిశుభ్రత, శానిటరీ న్యాప్‌కిన్ల లభ్యత, మరుగుదొడ్లు, స్నానపు గదులు, తాగునీటి సౌకర్యం, వసతి గదుల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

వివిధ సమయాల్లో తనిఖీలు నిర్వహించాలి

కేజీబీవీలలో ఉదయం విద్యార్థుల హాజరు, అల్పాహారం, తరగతి గది బోధన, మధ్యాహ్న భోజనం, డిజిటల్ లెర్నింగ్, సాయంత్రం అధ్యయనం, రాత్రి వసతి ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించేలా ఎంఈఓలు తమ సందర్శన సమయాల్లో మార్పులు చేసుకోవాలని ఆదేశించారు. ప్రతిరోజూ ఒకే సమయంలో కాకుండా వివిధ సమయాల్లో పాఠశాలలను సందర్శించి, తనిఖీలు నిర్వహించాలని తెలిపారు.

రోజువారీ తనిఖీ నివేదిక తప్పనిసరి

ప్రతి ఎంఈఓ రోజువారీ తనిఖీల వివరాలను ప్రత్యేక కేజీబీవీ పర్యవేక్షణ రిజిస్టర్‌లో నమోదు చేసి, జిల్లా విద్యాశాఖాధికారికి ప్రతిరోజూ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. తనిఖీల్లో గుర్తించిన లోపాలు, వాటి పరిష్కారానికి జారీ చేసిన సూచనలు, బాధ్యత వహించే వ్యక్తులు, సమస్యల పరిష్కారానికి నిర్దేశించిన గడువును నివేదికలో స్పష్టంగా పొందుపరచాలని తెలిపారు.

విద్యార్థినుల భద్రతకు సంబంధించిన సమస్యలు, ఆహార కొరత, ఆరోగ్య సమస్యలు, పారిశుద్ధ్య లోపాలు వంటి తీవ్రమైన అంశాలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ఈ ఆదేశాలను తక్షణమే అమలు చేయాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా, తప్పుడు నివేదికలు సమర్పించినా సంబంధిత నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

విద్యార్థినులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, ఆరోగ్యకరమైన వసతి వాతావరణం కల్పించడమే ఈ ప్రత్యేక పర్యవేక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వెల్లడించారు.

తక్కువ తూకంతో విక్రయిస్తే కఠిన చర్యలు

బియ్యం, కిరాణా దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై 10 కేసులు నమోదు





మన మీ వార్త అక్టోబర్ 31 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

వరంగల్: వినియోగదారులకు సరుకులను నిర్ణీత తూకం కంటే తక్కువగా విక్రయిస్తూ మోసాలకు పాల్పడితే వ్యాపారులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి కూచన మనోహర్ హెచ్చరించారు. శనివారం వరంగల్ పట్టణంలోని పలు బియ్యం దుకాణాలు, కిరాణా, జనరల్ స్టోర్లలో తూనికలు, కొలతల శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బియ్యం బస్తాలను తూకం వేయగా, 26 కిలోలుగా పేర్కొన్న బస్తాల్లో కేవలం 25 కిలోల బియ్యం మాత్రమే ఉన్నట్లు గుర్తించి మరియు ప్యాకేజ్డ్ కమోడిటీస్ నిబంధనలను ఉల్లంగించిన వారిపై 10 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కూచన మనోహర్ మాట్లాడుతూ, ప్రతి వ్యాపారి ప్యాకింగ్ చేసిన సరుకులపై నికర బరువును స్పష్టంగా ముద్రించాలని, ప్రకటించిన బరువుకు అనుగుణంగానే వినియోగదారులకు సరుకులు విక్రయించాలని సూచించారు. బస్తాలపై పేర్కొన్న బరువు కంటే తక్కువగా సరుకులు విక్రయిస్తే తూనికలు, కొలతల చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

వినియోగదారులు సైతం సరుకులు కొనుగోలు చేసే సమయంలో ప్యాకెట్లపై ముద్రించిన నికర బరువును, తూకాన్ని పరిశీలించాలని సూచించారు. వ్యాపారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, వినియోగదారుల హక్కులను కాపాడేందుకు తనిఖీలు కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐక్యతా స్ఫూర్తితో ముందుకు సాగాలి:

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

కలెక్టరేట్ లో ఘనంగా ఐక్యతా దినోత్సవ వేడుకలు.

నిర్మల్ జిల్లా, అక్టోబర్ 31 మన మీ వార్త)





సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐక్యతా స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పిలుపునిచ్చారు.

భారత తొలి ఉప ప్రధాని, మాజీ హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151 వ జయంతి సందర్భంగా శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అధికారులు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో కీలక భూమిక పోషించడమే కాకుండా, స్వాతంత్ర్యం అనంతరం అనేక సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన ఉక్కుమనిషి పటేల్ అని కొనియాడారు. అధికారులు, సిబ్బంది అంతా సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కంకణబద్దులు కావాలని తెలిపారు. ఈ ఐక్యతా దినోత్సవ వేడుకల్లో అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

మీ వార్త అక్టోబర్ 31 సూర్యాపేట జిల్లా ప్రతినిధి



సూర్యాపేట: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ఆసక్తి చూపుతూ ప్రతిభ చాటాలని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు కే. అనుష, రవితేజ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంఎస్‌కే ప్రసాద్ క్రికెట్ స్టేడియంలో నారాయణ ప్రీమియర్ గేమ్స్‌ను వారు ప్రారంభించారు. ఈ పోటీల్లో కబడ్డీ, ఖోఖో, రన్నింగ్, చెస్, క్యారమ్స్ తదితర క్రీడల్లో 8 టీములు పాల్గొన్నాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలు శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలను పెంపొందిస్తాయని తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విజేతలకు మెమెంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం రమణ రెడ్డి, ఏజీఎం రమేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ నవనీత, హరిత, సంజీవ్ కుమార్, నరేష్, దివ్య, సైదులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ మూడున నిర్మల్ లో మహాపాదయాత్ర మండల సంయుక్త సమావేశం

లక్ష్మణ్ చందా, అక్టోబర్ 31 (మన మీ వార్త)



మండల కేంద్రంలోని నవంబర్ 3 న నిర్మల్ లో జరిగే మహాపాదయాత్ర సంయుక్త సమావేశం గురించి ప్రజల సమస్య పరిష్కారం కోసం సాగుతున్న ఈ మహా పాదయాత్రలో ఇదొక చారిత్రాత్మక ఘట్టం నవంబర్ 3న మన నిర్మల్ గడ్డపై జరుగుతున్న ఈ మహా పాదయాత్ర సంయుక్త సమావేశానికి లక్ష్మణ్ చందా మండల్ ఇన్చార్జిలు సరికెల గంగన్న,సామరాజేశ్వర్ రెడ్డి,కమల్నయాన్,అదేవిధంగా వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు హాజరు కావడం జరిగింది. ఈ మహా పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేయాలని సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు.

ఫార్చ్యూన్ అవెన్యూలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనుల పరిశీలన -- క్షేత్రస్థాయిలో అధికారుల పర్యటన

యాప్రాల్, అక్టోబర్ 31:(వార్త ప్రతినిధి)



మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నాయకత్వంలో కౌకూర్ -- యాప్రాల్ డివిజన్ పరిధిలోని ఫార్చ్యూన్ అవెన్యూ కాలనీ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి.



కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను మల్కాజిగిరి జోన్ సూపరింటెండింగ్ ఇంజినీర్ లక్ష్మణ్ అధికారుల బృందంతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని సీసీ రోడ్ల నిర్మాణంలోనే 600 వీవీ స్టార్మ్ వాటర్ పైపుల క్రాసింగ్‌లు ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. తద్వారా భవిష్యత్తులో రోడ్లు తవ్వాల్సిన అవసరం ఉండదన్నారు.

అలాగే పార్క్ లైన్ వద్ద ఫస్ట్, సెకండ్ లైన్లను కలిపే కనెక్టింగ్ రోడ్డు నిర్మాణం, ఇప్పటికే ఉన్న డ్రైనేజీ లైన్లకు అదనంగా అవసరమైన చోట కొత్త డ్రైనేజీ పనులకు అంచనాలు తయారు చేయాలని సూచించారు.

ఈ పర్యటనలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుడిమెళ్ల మల్లికార్జున్ కాలనీలోని రోడ్లు, వర్షపు నీటి నిల్వ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మౌలిక సదుపాయాలను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డీఈ పద్మలత, వర్క్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, కాంట్రాక్టర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

అదనపు కట్నం కోసం వేధింపులు... కేసు నమోదు!

వివాహ సమయంలో రూ.5 లక్షలు,10 తులాల బంగారం ఇచ్చినా వేధింపులు!

భర్త, అత్తమామలు, ఆడపడుచుపై ఫిర్యాదు

కేసు నమోదు చేసిన వనపర్తి రూరల్ ఎస్సై రిషికేష్

ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో అక్టోబర్ 31 మీ వార్త :



వనపర్తి జిల్లా న్యూస్ : అదనపు కట్నం కోసం వేధిస్తున్నారంటూ ఓ వివాహిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త, అత్తమామలు, ఆడపడుచుపై వనపర్తి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. వనపర్తి పట్టణంలోని లక్ష్మీనరసింహ కాలనీకి చెందిన పగిడాల సౌమ్య (28)కు 2021లో మహబూబ్‌నగర్‌కు చెందిన మేకల ప్రభాకర్‌తో వివాహం జరిగింది. వివాహ సమయంలో వరుడి కుటుంబానికి రూ.5 లక్షల నగదు, 10 తులాల బంగారం కట్నంగా ఇచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.వివాహమైన తొలినాళ్లలో దంపతులు సఖ్యతగానే ఉన్నప్పటికీ, ఆ తర్వాత అదనపు కట్నం కోసం భర్త మేకల ప్రభాకర్‌తో పాటు అత్తమామలు పద్మ, ఆంజనేయులు, ఆడపడుచు గీత వేధిస్తున్నారని సౌమ్య పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.బాధితురాలి ఫిర్యాదు మేరకు వనపర్తి రూరల్ ఎస్సై రిషికేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడికానున్నాయి...

ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలి

- గడువులోగా భూముల రీ సర్వే పూర్తి చేసేలా ప్రణాళికలు అమలు చేయాలి:

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

నిర్మల్ జిల్లా ,అక్టోబర్ 31(మన మీ వార్త)

ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఇసుక అక్రమ రవాణాపై చర్యలు, భూముల రీ సర్వే, ఇతర రెవెన్యూ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో అరికట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జరిమానాలు విధించి, వాహనాలు జప్తు చేయాలన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడకూడన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు నిర్మాణాలకు కేవలం టిజిఎండిసి లేదా మన ఇసుక వాహనం యాప్ ద్వారా మాత్రమే ఇసుక పొందాలని తెలిపారు.



భూముల రీ సర్వే వివరాలను మండలాల వారీగా సమీక్షించారు. జిల్లాలో 19 మండలాలకు 21 సర్వే పరికరాలు (రోవర్లు) ఉన్నాయని, స్పష్టమైన ప్రణాళికలతో గడువులోగా రీ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జిల్లాకు మరిన్ని సర్వే యంత్రాలు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. ప్రతి సర్వే సిబ్బందికి టోపీ, తాగునీరు, ఓఆర్ఎస్ పొట్లాలతో కూడిన కిట్ లను అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట మాధవ రావు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో దేవీదాస్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

16 రోజులు గడిచినా శ్రవణ్ మృతి కేసులో నివేదికలేవీ?

- బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి: లంబాడి విద్యార్థి సేన

మీ వార్త అక్టోబర్ 31 సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట జిల్లా: చేతికి అందివచ్చిన ఒక్కగానొక్క కుమారుడిని కోల్పోయి 16 రోజులు గడుస్తున్నా తమకు న్యాయం జరగడం లేదని వంకుడోతు శ్రవణ్ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుమారుడి మృతికి గల అసలు కారణాలు ఇప్పటికీ తెలియకపోవడం, పోస్టుమార్టం, CDR, ఫోరెన్సిక్ నివేదికలపై స్పష్టత లేకపోవడంపై కుటుంబ సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో లంబాడి విద్యార్థి సేన ఆధ్వర్యంలో ఘటన స్థలాన్ని సందర్శించి, బాధిత కుటుంబ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.భల్లా తండాకు చెందిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా లంబాడి విద్యార్థి సేన సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు లకావత్ వీరన్న నాయక్ మాట్లాడుతూ.. శ్రవణ్ మృతి చెంది 16 రోజులు గడుస్తున్నా పోస్టుమార్టం, జణ=, ఫోరెన్సిక్ నివేదికలపై స్పష్టమైన సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. నివేదికలు సిద్ధంగా ఉంటే చట్టపరమైన విధానంలో బాధిత కుటుంబానికి అందించాలని,ఇంకా పెండింగ్‌లో ఉంటే ఆలస్యానికి గల కారణాలను, నివేదికలు ఎప్పటిలోగా వస్తాయో స్పష్టంగా తెలియజేయాలని డిమాండ్ చేశారు. విచారణ పురోగతిపై పోలీసులను ప్రశ్నించినప్పుడు సరైన సమాధానం ఇవ్వకపోగా, అవమానకరంగా మాట్లాడినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారని తెలిపారు. ఈ కేసును ఉన్నతాధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించి, సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు లంబాడి విద్యార్థి సేన పోరాటం కొనసాగిస్తుందని వీరన్న నాయక్ స్పష్టం చేశారు. నివేదికలు అందించడంలో జాప్యం కొనసాగితే, విచారణలో పురోగతి కనిపించకపోతే క్షేత్రస్థాయిలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే సూర్యాపేట ఎస్పీ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయాల ముట్టడి



కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో లంబాడి విద్యార్థి సేన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు హరీష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు లకావత్ వీరన్న నాయక్, రాష్ట్ర కార్యదర్శి ధరావత్ రవి నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ శివ నాయక్, జిల్లా కోఆర్డినేటర్ సుమన్ నాయక్, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు నరసింహ, చివ్వెంల మండల అధ్యక్షులు రమేష్ నాయక్, నాయకులు భూక్యా చంటి నాయక్, మోతె మండలం మాజీ సర్పంచ్ బాలాజీ, భల్లా తండాకు చెందిన వెంకన్న నాయక్, రమేష్, వంకుడోత్ గాంధీ, భల్లా తండా సర్పంచ్ భూక్య మల్సూర్, మృతుడి బావ సపావత్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయుల మధ్య ఆనందంగా రవితేజ బర్త్‌డే వేడుకలు!

- 9వ వార్డులో జన్మదిన సందడి,రవితేజకు శుభాకాంక్షల వెల్లువ!

- శాలువాతో సన్మానం,బహుమతులతో అభిమానం!

- రవితేజకు ఆత్మీయుల ఆశీస్సులు,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని దీవెనలు!

- కుటుంబ సమేతంగా జన్మదిన వేడుకలు,సంతోషాల మధ్య రవితేజ బర్త్ డే!

ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో అక్టోబర్ 31 మీ వార్త :



వనపర్తి పట్టణం 9వ వార్డు: జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఆత్మీయుల మధ్య ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరిగాయి. 9వ వార్డుకు చెందిన చీర్ల రవితేజ జన్మదినాన్ని పురస్కరించుకుని డీజే చీర్ల రాజు, చీర్ల శాంతయ్య, చీర్ల అంజి, చీర్ల నాగేంద్రం, చీర్ల పాండు, చీర్ల రాజు, చీర్ల సత్యం, చీర్ల శివ, చీర్ల శాంతి, చీర్ల సుధాకర్, చీర్ల తిరుమలేష్ తదితరులు కుటుంబ సమేతంగా పాల్గొని రవితేజకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జన్మదిన వేడుకలను ఆత్మీయ వాతావరణంలో నిర్వహిస్తూ రవితేజను శాలువాతో ఘనంగా సన్మానించారు. పూల బొకే అందజేసి, బహుమతులు, కానుకలు ఇచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఆత్మీయుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలు సందడిగా సాగాయి. అందరూ కలిసి రవితేజకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా వారు మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. రవితేజ భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని, ప్రతి అడుగులో విజయం తోడుగా నిలవాలని ఆకాంక్షించారు.ఆత్మీయుల మధ్య ప్రేమానురాగాలు వెల్లివిరిసిన ఈ జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులకు,



స్నేహితులకు మధురానుభూతిని మిగిల్చాయి. శాలువా సత్కారం, పూల బొకేలు, బహుమతులతో రవితేజ జన్మదిన వేడుకలకు ప్రత్యేక ఆకర్షణ చేకూరింది. అందరి అభిమానాలు, ఆశీస్సుల మధ్య రవితేజ జన్మదిన వేడుకలు ఆనందంగా ముగిశాయి...

డ్రగ్స్ నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ!

- డ్రగ్ పెడ్లర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి,ఈగిల్ ఫోర్స్ ఎస్పీ పీవీ పద్మజా

- నషా ముక్త్ భారత్ 2029 లక్ష్యంగా విస్తృత అవగాహన

- కమ్యూనిటీ పోలీసింగ్‌తో డ్రగ్స్ నిర్మూలనకు కృషి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి ఐపిఎస్

ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో అక్టోబర్ 31 మీ వార్త :



వనపర్తి జిల్లా న్యూస్ : జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని తెలంగాణ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఈగిల్ ఫోర్స్) ఎస్పీ పీవీ పద్మజా, ఐపీఎస్ పోలీసు అధికారులకు సూచించారు. డ్రగ్స్ సరఫరా చేసే ప్రధాన పెడ్లర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి నెట్‌వర్క్‌ను పూర్తిస్థాయిలో ఛేదించాలని ఆదేశించారు.
వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం ఈగిల్ ఫోర్స్ ఎస్పీ పీవీ పద్మజా, జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి, ఐపీఎస్ అధ్వర్యంలో ఎన్‌డీపీఎస్ కేసులపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో నమోదైన కేసుల పురోగతి, పెండింగ్ కేసుల దర్యాప్తు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, సరఫరా వ్యవస్థపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఎస్పీ పీవీ పద్మజా మాట్లాడుతూ.. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల సరఫరాలో కీలకంగా వ్యవహరిస్తున్న వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్‌డీపీఎస్ చట్టంపై దర్యాప్తు అధికారులకు పూర్తి అవగాహన ఉండాలని, పక్కా ఆధారాలతో కేసుల దర్యాప్తు పూర్తి చేసి నిందితులకు శిక్షలు పడేలా పటిష్టమైన చార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. కేసుల విచారణలో చట్టపరమైన నిబంధనలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు.నషా ముక్త్ భారత్ 2029 లక్ష్యంగా పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పద్మజా సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ప్రజలను భాగస్వాములను చేస్తూ మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై యువతకు అవగాహన కల్పించాలని తెలిపారు.జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి మాట్లాడుతూ... వనపర్తి జిల్లాను





మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పోలీసుశాఖ తరఫున సమగ్ర కార్యాచరణ అమలు చేస్తామని వెల్లడించారు. డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలపై నిరంతర నిఘా కొనసాగిస్తూ బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు, యువత, విద్యాసంస్థలను భాగస్వాములను చేస్తూ కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలన పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేసి సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో ఈగిల్ ఫోర్స్ డీఎస్పీ బుచ్చయ్య, వనపర్తి డీసీఆర్బీ డీఎస్పీ బాలాజీ, వనపర్తి సీఐ సుగంధరత్నం, కొత్తకోట సీఐ రమేష్, ఆత్మకూరు సీఐ శివకుమార్, జిల్లా ఎస్సైలు, ఈగిల్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు...

అవినీతికి దూరంగా ఉండాలి,ప్రజలకు నిస్వార్థ సేవలందించాలి!

- ప్రభుత్వ ఉద్యోగులకు అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ పిలుపు
- లంచం తీసుకోవడమే కాదు,ఇవ్వడం కూడా నేరమే!
- లంచం అడిగితే భయపడొద్దు,ఏసీబీకి ఫిర్యాదు చేయండి
- అవినీతిపై ఫిర్యాదులకు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064
- విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్--2026లో భాగంగా ఉద్యోగులకు అవగాహన
- ప్రభుత్వ ఉద్యోగుల్లో నైతిక విలువలు పెంపొందించాలి
- పారదర్శక పాలనతోనే ప్రజలకు మెరుగైన సేవలు

ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో అక్టోబర్ 31 మీ వార్త :

వనపర్తి జిల్లా న్యూస్ : ప్రభుత్వ ఉద్యోగులు అవినీతికి దూరంగా ఉంటూ, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, ప్రజలకు పారదర్శకమైన, నిస్వార్థ సేవలందించాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగం ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశమని, ప్రతి ఉద్యోగి తన బాధ్యతలను గుర్తించి జవాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు.విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్--2026లో భాగంగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఆధ్వర్యంలో శనివారం వనపర్తి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వ ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్, ఏసీబీ ఇన్‌స్పెక్టర్ ఎస్.కె. జిలానీ ముఖ్య అతిథులుగా హాజరై అవినీతి నిర్మూలన, నైతిక విలువలు, ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యతలపై అవగాహన కల్పించారు.

అవినీతి ఉద్యోగుల ప్రతిష్ఠను దెబ్బతీస్తుంది!

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణలో







ఎలాంటి అవినీతికి తావివ్వకుండా ప్రజలకు సేవలందించాలని అన్నారు. అవినీతికి అలవాటు పడితే అది క్రమంగా వ్యసనంగా మారి, ఉద్యోగుల వ్యక్తిగత ప్రతిష్ఠతో పాటు నిజాయితీగా పనిచేసే ఇతర ఉద్యోగుల గౌరవాన్ని కూడా దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి నైతిక విలువలకు కట్టుబడి, ప్రజలకు అందించే సేవల్లో పారదర్శకత పాటించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తెలిపారు.

లంచం తీసుకున్నా.. ఇచ్చినా నేరమే!

ఏసీబీ ఇన్‌స్పెక్టర్ ఎస్.కె. జిలానీ మాట్లాడుతూ.. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం అక్టోబర్ 26 నుంచి నవంబర్ 1వ తేదీ వరకు విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏసీబీ డైరెక్టర్ జనరల్ చారు సిన్హా, ఐపీఎస్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అవినీతి నిరోధక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు నైతిక విలువలను పాటిస్తూ, అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా విధులు నిర్వర్తించాలని సూచించారు. లంచం తీసుకోవడం ఎంత నేరమో, లంచం ఇవ్వడం కూడా అంతే నేరమని స్పష్టం చేశారు. అవినీతి వల్ల ప్రభుత్వ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం తగ్గుతుందని, ప్రజలకు న్యాయబద్ధంగా అందాల్సిన సేవలకు ఆటంకం కలుగుతుందని పేర్కొన్నారు. అవినీతిని అరికట్టేందుకు ఏసీబీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.

లంచం డిమాండ్ చేస్తే 1064కు ఫోన్ చేయండి!

ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ అధికారి అయినా, ఉద్యోగి అయినా లంచం డిమాండ్ చేసినా, అవినీతికి పాల్పడినా లేదా అవినీతికి సంబంధించిన అక్రమాలపై సమాచారం ఉన్నా ప్రజలు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని ఇన్‌స్పెక్టర్ ఎస్.కె. జిలానీ సూచించారు. అవినీతికి సంబంధించిన సమాచారాన్ని ఏసీబీ దృష్టికి తీసుకువచ్చి, అవినీతి రహిత సమాజ నిర్మాణంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు.ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత పెంపొందించడం, ఉద్యోగుల్లో నైతిక విలువలను బలోపేతం చేయడం, అవినీతిపై ప్రజల్లో చైతన్యం కల్పించడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని వివరించారు. నిజాయితీతో కూడిన పాలన ద్వారానే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని, అవినీతిని అరికట్టడంలో ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) రామిరెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (జెడ్పీ సీఈవో) యాదయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి!







- పెద్దగూడెం, కిష్టగిరిలో ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియను పరిశీలించిన బీజేపీ రాష్ట్ర నాయకులు
- విద్యావంతులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకోవాలి
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి: రాష్ట్ర నాయకుల పిలుపు

ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో అక్టోబర్ 31 మీ వార్త :

వనపర్తి జిల్లా న్యూస్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు భాగస్వాములు కావాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదుకు ముందుకు రావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామన్న వెంకటేశ్వర రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం వనపర్తి మండలంలోని పెద్దగూడెం, కిష్టగిరి గ్రామాల్లో బీజేపీ వనపర్తి మండల అధ్యక్షుడు సంద వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను రాష్ట్ర నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు విద్యావంతులు, మేధావులు తమ అభిప్రాయాలను ఓటు ద్వారా వ్యక్తం చేసే ముఖ్యమైన అవకాశమని పేర్కొన్నారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకుని, రాబోయే ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని బీజేపీ నాయకులు విమర్శించారు. తెలంగాణలో అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగడం లేదని, ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టభద్రులు రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆలోచనాత్మకంగా ఓటు వేయాలని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల మండల కన్వీనర్ సత్యనారాయణ, మండల కోశాధికారి కె. రాజేష్ శెట్టి, శక్తి కేంద్ర ఇన్‌చార్జి తోక తిరుమలయ్య, మండల ఉపాధ్యక్షుడు యాదగిరి, కిష్టగిరి గ్రామ బూత్ అధ్యక్షుడు నాగరాజు, పెద్దగూడెం గ్రామ బూత్ అధ్యక్షుడు నాగరాజుతో పాటు బాలరాజు, చిన్నప్ప, కిష్టయ్య, కావలి శివయ్య, వెంకటయ్య, అంజి తదితరులు పాల్గొన్నారు...

ఏడో రోజూ ఆగని దీక్ష...అధికారుల్లో చలనం ఏదీ?

- బెల్టు షాపుల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి
- బార్లపై రూ.30 లక్షల అదనపు భారం?
- ప్రివిలేజ్ పన్నుపై పునరాలోచించాలి
- దీక్ష కొనసాగుతున్నా స్పందన కరువు... దామోదర్ గౌడ్ ఆవేదన
- ప్రభుత్వం దిగివచ్చి సమస్యలు పరిష్కరించాలి
- పర్మిట్ రూమ్ నిబంధనలు కఠినంగా అమలు చేయాలి
- బార్ల మూసివేత పరిస్థితి రానివ్వొద్దు... ప్రభుత్వానికి అసోసియేషన్ విజ్ఞప్తి
- అధికారుల నిర్లక్ష్యంపై దామోదర్ గౌడ్ ఆవేదన

ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 31:





ప్రతినిధి న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా కొనసాగుతున్న బెల్టు షాపులను పూర్తిగా నిర్మూలించాలని, బార్ అండ్ రెస్టారెంట్లపై ప్రభుత్వం విధించబోయే ప్రివిలేజ్ పన్నును పునఃపరిశీలించాలని తెలంగాణ బార్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరాహార దీక్ష ఏడో రోజుకు చేరినా అధికారులు స్పందించకపోవడంపై అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ బార్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాంపల్లిలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయం ఎదుట చేపట్టిన ఆందోళనలో ప్రతినిధులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ తమ డిమాండ్లను వినిపించారు. పర్మిట్ రూమ్ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, అక్రమ బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1,150 బార్లు ఉండగా, వాటిలో 80 శాతం మధ్యతరగతి వర్గాలకు చెందినవేనని తెలిపారు. ప్రభుత్వం ప్రతిపాదించిన కొత్త పన్ను అమలైతే ఒక్కో బార్‌పై సుమారు రూ.30 లక్షల వరకు అదనపు భారం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం పన్ను విధింపు అంశంపై పునరాలోచన చేసి బార్ అండ్ రెస్టారెంట్ యజమానులకు ఉపశమనం కల్పించాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే బార్లను మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చని హెచ్చరించారు. ఏడో రోజు నిరాహార దీక్ష కొనసాగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ తీసుకుని తమ డిమాండ్లపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎక్సైజ్ శాఖ అధికారులకు అందజేశారు. బార్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తమ డిమాండ్ల పరిష్కారం కోసం నిరాహార దీక్ష చేస్తున్న అధ్యక్షుడు దామోదర్ గౌడ్, ఇతర ప్రతినిధులు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ సలహాదారు బాలరాజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు...

సేవా కార్యక్రమాల్లో దుర్గమాత యూత్ ముందడుగు!

ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ట్యూబ్‌లైట్ల ఏర్పాటు
గ్రామ ప్రజలకు మెరుగైన వెలుతురు అందించడమే లక్ష్యం



ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో అక్టోబర్ 31 మీ వార్త :

వనపర్తి జిల్లా,నాగపూర్: గ్రామంలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో నాగపూర్ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద దుర్గమాత యూత్ ఆధ్వర్యంలో ట్యూబ్‌లైట్లు ఏర్పాటు చేశారు. గ్రామంలో వెలుతురు సదుపాయం మెరుగుపడటంతో పాటు, ఆలయం పరిసరాలు రాత్రి వేళల్లో సైతం ప్రకాశవంతంగా ఉండేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో దుర్గమాత యూత్ అధ్యక్షుడు నాగం మనోహర్ రెడ్డి, కమిటీ సభ్యుడు లాలి సాయి రెడ్డి, వార్డు నంబర్ శివ పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం అభినందనీయమని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ గ్రామ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపడుతూ, సమాజ సేవలో ముందుంటామని దుర్గమాత యూత్ సభ్యులు తెలిపారు...

ఓటు బచావో
-- దేశ్ బచావో ర్యాలీకి మంత్రి జూపల్లి!

- ఢిల్లీ మహా సంగ్రామ్ ర్యాలీలో పాల్గొనేందుకు పయనం
- రేపు రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ భారీ ర్యాలీ
- మంత్రి వెంట కొల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు

ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 31:



ప్రతినిధి న్యూస్: న్యూఢిల్లీలో నవంబర్ 1న నిర్వహించనున్న 'ఓటు బచావో -- దేశ్ బచావో' మహా సంగ్రామ్ ర్యాలీలో పాల్గొనేందుకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఆయన ఢిల్లీకి పయనమయ్యారు. మంత్రి వెంట కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

రామ్‌లీలా మైదానంలో భారీ ర్యాలీ...

దేశ రాజధాని న్యూఢిల్లీలోని చారిత్రక రామ్‌లీలా మైదానం వేదికగా ఆదివారం నిర్వహించనున్న ఈ ర్యాలీకి కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రతిపక్ష ఇండియా కూటమి నేతలు, వివిధ రాష్ట్రాల నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. ఓటు హక్కు పరిరక్షణ నినాదంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొననున్నారు.ఈ ర్యాలీలో పాల్గొనేందుకు మంత్రి జూపల్లి ఢిల్లీ పర్యటనకు బయలుదేరడంతో కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణుల్లో ఆసక్తి నెలకొంది...

డీజీపీ కార్యాలయంలో
ఘనంగా వల్లభభాయ్ పటేల్ జయంతి

హైదరాబాద్ సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యత దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) కార్యక్రమాన్ని శనివారం డీజీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజీ (పిడ ఎల్) గజరావు భూపాల్ పోలీసు అధికారులు, సిబ్బందితో జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. మల్టీ జోన్-ఎ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి దేశ సమైక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభభాయ్ పటేల్ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానంతరం సంస్థానాల విలీనంలో కీలక పాత్ర పోషించి దేశ ఐక్యతకు బలమైన పునాది వేశారని గుర్తుచేశారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ జాతీయ సమైక్యత, సమగ్రతను కాపాడేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐజీ (అడ్మిన్) అన్యోన్య, పలువురు పోలీసు అధికారులు, సీఏవోలు, ఏవోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాలకొల్లు లో మంత్రి నిమ్మల పరిశీలన

పాలకొల్లు ఆర్నాబ్ తుఫాన్ నేపథ్యంలో పాలకొల్లులోని ఏఎంసి ఇండోర్, పూలపల్లి, అడవి పాలెం విద్యుత్ కేంద్రాలను మంత్రి నిమ్మల రామానాయుడు సందర్శించారు. ప్రస్తుత స్థితిలో నెలరోజులు పట్టే విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ పనులు వారం రోజుల్లోనే జరిగేలా వేగవంతంగా జరుగుతున్న పనులను స్వయంగా పరిశీలించారు. సీఎం చంద్రబాబు రి ఆదేశాలతో పెద్ద ఎత్తున మిషనరీతో పాటు, రాష్ట్రంలోని ఇతర జిల్లాలు, తెలంగాణ, ఒరిస్సా, ఝార్ఖండ్ తదితర ప్రాంతాల నుంచి వచ్చి రాత్రింబవళ్లు నిరంతరంగా శ్రమిస్తున్న విద్యుత్ సిబ్బంది తో మమేకమయ్యారు. వారిని అభినందించడం మరియు విద్యుత్ పునరుద్ధరణ పూర్తయ్యే వరకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, కూటమి నాయకులు గ్రామాలలో అన్ని విధాలుగా సహకరించాలని కోరారు.

రాప్తాడు ఘటనపై స్పందించిన హోంమంత్రి అనిత

అమరావతి : రాప్తాడు ఘటనపై హోంమంత్రి అనిత స్పందించారు. పదో తరగతి విద్యార్థినిపై దాడి ఘటన అత్యంత దురదృష్టకరమని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటాం. విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా ఎస్పీకి తగిన సూచనలు ఇచ్చామని అన్నారు. ఈ ఘటనలో నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారుర.

తెగిపడిన విద్యుత్ తీగలు.. రెండు ఎద్దుల మృతి

ఎద్దుల బండిపై వెళ్తుండగా ప్రమాదం.. తండ్రీకొడుకులకు తప్పిన ప్రాణాపాయం
వ్యవసాయానికి ఆధారమైన మూగజీవాలను కోల్పోయిన రైతు కుటుంబం
విద్యుత్ శాఖ పర్యవేక్షణపై ప్రశ్నలు.. బాధితులకు పరిహారం అందించాలని విజ్ఞప్తి

రాజవొమ్మంగి : రాజవొమ్మంగిలో తెగిపడిన విద్యుత్ తీగలు తగిలి రెండు ఎద్దులు మృతి చెందాయి. మరిచెట్ల దేవుడు కుమారుడు మరిచెట్ల శ్రీను, ఆయన కుమారుడు వెంకట మురళి కలిసి ఎద్దుల బండిపై వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మార్గమధ్యంలో తెగిపడిన విద్యుత్ తీగలు తగలడంతో రెండు ఎద్దులు అక్కడికక్కడే మృతి చెందాయి. బండిపై ఉన్న తండ్రీకొడుకులు ప్రాణాలతో బయటపడ్డారు. వ్యవసాయ పనులకు ఆధారమైన రెండు ఎద్దులు కళ్లముందే మృతి చెందడంతో బాధిత కుటుంబం తీవ్ర ఆవేదనకు గురైంది.

హోటళ్లలో అపరిశుభ్రత బట్టబయలు!

కిచెన్లలో బొద్దింకలు, ఎలుకల వ్యర్థాలు..
14 హోటళ్ల లైసెన్సులు సస్పెండ్
22 ఆహార సంస్థల్లో తనిఖీలు
544 కిలోల కలుషిత ఆహారం ధ్వంసం
21 ఆహార నమూనాల సేకరణ
మరో 13 కిలోల వాడిన నూనె పారబోత



హైదరాబాద్: నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార భద్రతా ప్రమాణాల ఉల్లంఘనలు వెలుగుచూశాయి. గోల్కొండ, చార్మినార్ జోన్ల పరిధిలో అక్టోబర్ 31న ఎ+ ఖాళీజు అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఎన్ఫోర్స్మెంట్ విభాగానికి చెందిన 22 ప్రత్యేక బృందాలు, ఫుడ్ సేఫ్టీ అధికారులు, పోలీసుల సహకారంతో మొత్తం 22 ఆహార సంస్థలను తనిఖీ చేశాయి. ఈ సందర్భంగా పలు హోటళ్ల వంటగదుల్లో తీవ్ర అపరిశుభ్ర పరిస్థితులను గుర్తించారు.

కిచెన్లలో పురుగులు.. కుళ్లిన ఆహారం

తనిఖీల్లో కొన్ని హోటళ్ల వంటగదుల్లో బొద్దింకలు, ఈగలు సంచరిస్తుండగా, మరికొన్ని చోట్ల ఎలుకల వ్యర్థాలు కనిపించాయి. కుళ్లిపోయిన కూరగాయలు, ఫంగస్ పట్టిన ఆహార పదార్థాలు, గడువు ముగిసిన వస్తువులను అధికారులు గుర్తించారు. వెజ్, నాన్‌వెజ్ పదార్థాలను ఒకే ఫ్రిజ్‌లో నిల్వ చేయడం, వండిన ఆహారాన్ని సరైన లేబుల్స్ లేకుండా భద్రపరచడం వంటి ఉల్లంఘనలు బయటపడ్డాయి.

వంట నూనె పదేపదే వినియోగం

కొన్ని హోటళ్లలో వంట నూనెను పదేపదే ఉపయోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వంటగదుల్లో మురికినీరు నిల్వ ఉండటం, అపరిశుభ్రమైన ఫ్రిజ్‌లు, తుప్పుపట్టిన పాత్రలు, మురికిగా ఉన్న చిమ్నీలు, ఎగ్జాస్ట్‌లు కనిపించాయి. ఆహార తయారీలో పాల్గొనే సిబ్బంది హెయిర్ నెట్స్, గ్లౌజులు, అప్రాన్లు ధరించకుండా విధులు నిర్వహిస్తున్నట్లు తనిఖీల్లో వెల్లడైంది.

544 కిలోల ఆహారం ధ్వంసం

అనుమానాస్పద కల్తీపై అధికారులు 21 ఆహార నమూనాలను సేకరించారు. కుళ్లిన కూరగాయలు, కలుషిత ఆహార పదార్థాలు, గడువు ముగిసిన వస్తువులు, పురుగులు పట్టిన పదార్థాలు కలిపి మొత్తం 544 కిలోల ఆహారాన్ని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. పదేపదే వినియోగిస్తున్నారనే అనుమానంతో మరో 13 కిలోల వాడిన వంట నూనెను పారబోశారు.

ప్రముఖ హోటళ్లకు షోకాజ్ నోటీసులు

తీవ్రమైన ఉల్లంఘనలు గుర్తించిన తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్, హోటల్ సబ్జీ, పిస్తా హౌస్, స్వీకార్ హోటల్, మండీ ఏ 36 అరేబియన్ కిచెన్, గోల్కొండ హోటల్ అండ్ రిసార్ట్స్, ఇంపీరియల్ మల్టీకుజిన్ రెస్టారెంట్, తైబా బేకరీలకు అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

14 హోటళ్ల లైసెన్సులు సస్పెండ్

తీవ్ర అపరిశుభ్రత, ఆహార భద్రతా నిబంధనల ఉల్లంఘనల నేపథ్యంలో 14 హోటళ్లు, రెస్టారెంట్ల ఖీఖాఖ× లైసెన్సులను అధికారులు సస్పెండ్ చేశారు. తక్షణమే వ్యాపార కార్యకలాపాలు నిలిపివేయాలని ఆదేశించారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిబంధనలు ఉల్లంఘించిన సంస్థలపై జరిమానాలతో పాటు తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

వేలం ద్వారా నిధుల సమీకరణకు సీఎం యోచన

-మొదటిపేజీ తరువాయి

కోరినవారు సరైన యాజమాన్య ఆధారాలు చూపలేకపోయారని ధర్మాసనం పేర్కొంది. రెవెన్యూ రికార్డుల్లోని కొన్ని నమోదులు కూడా చెల్లుబాటు కావని స్పష్టం చేసింది. దీంతో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న వివాదంలో తెలంగాణ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వెలువడింది.

వేలం ద్వారా నిధుల సమీకరణకు సీఎం యోచన

సుప్రీంకోర్టు తీర్పుపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. మియాపూర్ భూముల ద్వారా ప్రభుత్వానికి వనరులు సమకూర్చుకునే అవకాశాలను పరిశీలిస్తామని తెలిపారు. భూములను వేలం వేసి వచ్చే ఆదాయాన్ని సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యం, పేదలు, గిరిజనులు, దళితుల సంక్షేమానికి వినియోగించాలనే ఆలోచనను వెల్లడించారు. దీనిపై క్యాబినెట్ సబ్‌కమిటీ పరిశీలించి, అనంతరం ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇంకా వేలం ప్రక్రియ పూర్తికాలేదు.

రేవంత్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అభ్యంతరం

మరోవైపు మియాపూర్ భూములను వేలం వేయాలన్న ప్రభుత్వ ఆలోచనను బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తప్పుబట్టారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఈ భూములను కాపాడేందుకు న్యాయపోరాటం చేసిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వచ్చిన వెంటనే వేలం ప్రతిపాదన తీసుకురావడం సరైంది కాదని విమర్శించారు. విలువైన ప్రభుత్వ భూములను అమ్మడం వల్ల భవిష్యత్ తరాలకు వాటి సామాజిక ప్రయోజనాలు దూరమవుతాయని ఆరోపించారు. భూములను ప్రజా అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు.

400 ఎకరాలు ఖాళీ.. 150 ఎకరాల్లో నివాసాలు

సుప్రీంకోర్టు తీర్పు అనంతరం రంగారెడ్డి జిల్లా అధికారులు



భూముల పరిస్థితిపై సంయుక్త సర్వే నిర్వహించారు. ప్రాథమిక అంచనా ప్రకారం మొత్తం 550 ఎకరాల్లో సుమారు 400 ఎకరాలు ఖాళీగా ఉండగా, మరో 150 ఎకరాల్లో కాలనీలు, నివాస నిర్మాణాలు, ఇతర కట్టడాలు ఉన్నట్లు గుర్తించారు. ఖాళీగా ఉన్న భూమిని రక్షించేందుకు రెవెన్యూ, హెచ్ఎండీఏ అధికారులు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఉన్న నివాస నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోబోమని జిల్లా కలెక్టర్ వెల్లడించినట్లు సమాచారం.

ప్రజా ప్రయోజనాలకా.. ఆదాయ సమీకరణకా?

మియాపూర్ భూముల వ్యవహారంలో ఇప్పుడు ప్రధానంగా చర్చకు వస్తున్న అంశం వాటి వినియోగమే. వేలం ద్వారా ఆదాయం సమకూర్చుకుని అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయాలన్నది ప్రభుత్వ ఆలోచనగా కనిపిస్తోంది. మరోవైపు భూములను ప్రభుత్వ అవసరాలకు, సామాజిక సంక్షేమ కార్యక్రమాలకు నేరుగా వినియోగించాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే నివాసాలు ఏర్పడిన 150 ఎకరాల విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది కూడా కీలకంగా మారింది. రాజకీయ విమర్శలకు మించి ప్రజలకు ప్రయోజనం దక్కేలా నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. వేలం ప్రతిపాదనపై క్యాబినెట్ ఏం నిర్ణయిస్తుంది? భూముల వినియోగానికి ఎలాంటి ప్రణాళిక రూపొందిస్తుంది? నివాసాలు ఉన్న ప్రాంతాల సమస్యను ఎలా పరిష్కరిస్తుంది? అన్న ప్రశ్నలకు రానున్న రోజుల్లో సమాధానం లభించనుంది.

మోడల్ స్కూళ్లకు పబ్లిక్ స్కూళ్ల హోదా!

-మొదటిపేజీ తరువాయి

స్కూళ్లలో ఇకపై 1 నుంచి 5వ తరగతి వరకు కూడా విద్య అందించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఇందుకోసం ప్రతి పాఠశాలలో ఒక్కో తరగతికి రెండు సెక్షన్ల చొప్పున అదనపు తరగతి గదులు నిర్మించాల్సి ఉంటుంది. ఒక్కో పాఠశాలకు సుమారు రూ.3 కోట్ల చొప్పున మొత్తం 194 పాఠశాలలకు రూ.582 కోట్లు ఖర్చవుతాయని అంచనా వేసింది. ఈ నిధులను ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (ఏఐఐబీ) రుణంలో కొంత భాగం నుంచి వినియోగించాలని ప్రతిపాదించింది.

105 పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి

రాష్ట్రంలోని 105 మోడల్ స్కూళ్లలో భవన నిర్మాణాలు అసంపూర్తిగా ఉండటంతోపాటు మరమ్మతులు అవసరమని విద్యాశాఖ గుర్తించింది. వీటిలో 38 పాఠశాలల్లో నిర్మాణాలు పాక్షికంగా పూర్తికాగా, మరో 67 చోట్ల పనులు ప్రారంభించాల్సి ఉంది. అదనంగా ప్రహరీ గోడలు, పాఠశాల ప్రాంగణాల అభివృద్ధి, క్రీడా మైదానాలు, బాస్కెట్‌బాల్ కోర్టుల ఏర్పాటు వంటి పనులకు రూ.205.54 కోట్లు అవసరమని అంచనా వేసింది.

70 శాతం ఏఐఐబీ రుణం.. 30 శాతం రాష్ట్ర వాటా

మొత్తం రూ.787.54 కోట్ల ప్రణాళికలో 70 శాతం నిధులను ఏఐఐబీ రుణం ద్వారా, మిగిలిన 30 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చాలని ప్రతిపాదించారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులు సమకూరితే వాటిని ప్రభుత్వ వాటా కింద వినియోగించే ఆలోచనలో ఉన్నారు. ఇందుకోసం పాఠశాల విద్యాశాఖ ఇప్పటికే పబ్లిక్ ట్రస్టును ఏర్పాటు చేసింది.



కొత్తగా 58,200 సీట్ల కల్పన

ప్రస్తుతం 194 మోడల్ స్కూళ్లలో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు మొత్తం 1.59 లక్షల సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో సుమారు 1.10 లక్షల సీట్లు భర్తీ అయ్యాయి. ప్రాథమిక తరగతులను ప్రారంభించడం ద్వారా ఒక్కో పాఠశాలలో అదనంగా 300 సీట్లు అందుబాటులోకి రానున్నాయి. రెండు సెక్షన్లలో ఒక్కో తరగతికి 60 మంది చొప్పున విద్యార్థులకు ప్రవేశం కల్పించనున్నారు. దీంతో 194 పాఠశాలల్లో కలిపి అదనంగా 58,200 సీట్లు అందుబాటులోకి వస్తాయి.

ఆంగ్ల మాధ్యమ విద్యకు మరింత ప్రాధాన్యం

మోడల్ స్కూళ్లలో ఇప్పటికే పూర్తిస్థాయిలో ఆంగ్ల మాధ్యమంలో బోధన కొనసాగుతోంది. అయితే రవాణా సౌకర్యాలు లేకపోవడంతో కొన్ని ప్రాంతాల్లో విద్యార్థుల నమోదు ఆశించిన స్థాయిలో ఉండటం లేదని అధికారులు భావిస్తున్నారు. పబ్లిక్ స్కూళ్లుగా మార్పు చేయడంతోపాటు రవాణా సౌకర్యాలు కల్పిస్తే విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వ ఆమోదం, నిధుల కేటాయింపు అనంతరం ఈ ప్రణాళిక కార్యరూపం దాల్చనుంది.

పేదరికం తగ్గింపులో భారత్ పురోగతి!



-మొదటిపేజీ తరువాయి

లెక్కించిన తీవ్ర పేదరికం సైతం 27.1 శాతం నుంచి 2.6 శాతానికి పడిపోయిందని వివరించారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు

పేదరికాన్ని తగ్గించడం అంటే కేవలం నినాదాలు ఇవ్వడం కాదని, ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పులు తీసుకురావడమేనని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. దేశంలో 99.9 శాతం ఇళ్లకు విద్యుత్ సౌకర్యం అందుబాటులోకి వచ్చిందని, 2019 నాటికే గ్రామీణ పారిశుద్ధ్య కవరేజ్ 100 శాతానికి చేరిందని తెలిపారు. ఉజ్వల పథకం ద్వారా ఎల్పీజీ కనెక్షన్లు, జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నల్లా నీటి సౌకర్యం విస్తరించాయని వివరించారు. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద కోట్లాది మందికి రక్షణ కల్పించడంతో పాటు, సుమారు 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నట్లు చెప్పారు.

ఉపాధి, ఆరోగ్య రంగాల్లో చర్యలు

2017 నుంచి 2023 మధ్య దేశంలో 13.4 కోట్ల కొత్త ఉద్యోగాలు సృష్టించినట్లు కిషన్‌రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఉపాధి అవకాశాలు పెరిగాయని, అనేక కుటుంబాలకు అదనపు ఆదాయం సమకూరుతోందని పేర్కొన్నారు. కేన్సర్ చికిత్సకు ఉపయోగించే 487 ఔషధ బ్రాండ్ల ధరలను నవంబర్ 9 నుంచి తగ్గించినట్లు వెల్లడించారు. వాటిలో 276 రకాల మందుల ధరలు 50 నుంచి 90 శాతం వరకు తగ్గాయని, తద్వారా బాధితులకు ఏటా సుమారు రూ.2,500 కోట్ల మేర ఆదా అవుతుందని వివరించారు.

దళారుల ప్రమేయం లేకుండా పథకాల అమలు

స్వచ్ఛ భారత్, సౌభాగ్య, ఉజ్వల, జల్ జీవన్ మిషన్ వంటి పథకాలను లక్ష్యాధారితంగా అమలు చేయడం వల్లే సంక్షేమ ఫలాలు నేరుగా లబ్ధిదారులకు చేరుతున్నాయని కిషన్‌రెడ్డి అన్నారు. మధ్యవర్తుల ప్రమేయం, నిధుల లీకేజీలను తగ్గించేలా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా కేంద్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను కొనసాగిస్తోందని తెలిపారు.

గత పాలనతో పోల్చిన కిషన్‌రెడ్డి

కాంగ్రెస్ పాలనతో పోలిస్తే ప్రస్తుతం గ్రామీణ పారిశుద్ధ్యం, గ్యాస్ కనెక్షన్ల విస్తరణలో గణనీయమైన మార్పు వచ్చిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. 2014లో గ్రామీణ పారిశుద్ధ్య కవరేజ్ 38.7 శాతం, గ్యాస్ కనెక్షన్ల శాతం 55.9గా మాత్రమే ఉన్నాయని గుర్తుచేశారు. గతంలో 'గరీబీ హఠావో' వంటి నినాదాలకే పరిమితమయ్యారని కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు.

పేదల కష్టాలు తెలిసిన నాయకత్వం

ప్రధాని మోదీ పేదరికాన్ని స్వయంగా అనుభవించిన నాయకుడని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పేద కుటుంబాలు ఎదుర్కొనే వంటగ్యాస్, తాగునీరు, వైద్య ఖర్చుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. పేదల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని, 140 కోట్ల మంది ప్రజల భాగస్వామ్యంతో వికసిత్ భారత్ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

అన్నదాతకు నవంబర్ వానలే ఆశ!



-మొదటిపేజీ తరువాయి

లభ్యతపై సందిగ్ధత నెలకొంది. ఈ నేపథ్యంలో నవంబర్‌లో కురిసే వర్షాలపైనే అన్నదాతలు ఆశలు పెట్టుకున్నారు.

రెండు రాష్ట్రాల్లోనూ వర్షపాతం లోటు

అక్టోబర్ 30 నాటికి అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం తెలంగాణలో జూన్ 1 నుంచి అక్టోబర్ 30 వరకు సాధారణంగా 829.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 623.1 మిల్లీమీటర్లు మాత్రమే కురిసింది. దీంతో 206.8 మిల్లీమీటర్ల లోటు నమోదైంది. సాధారణ వర్షపాతంతో పోలిస్తే ఇది 25 శాతం తక్కువ. ఆంధ్రప్రదేశ్‌లోనూ పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. సాధారణంగా 743.2 మిల్లీమీటర్ల వర్షం కురవాల్సి ఉండగా, 516.7 మిల్లీమీటర్లకే పరిమితమైంది. అంటే 226.5 మిల్లీమీటర్ల లోటు నమోదైంది. సాధారణ వర్షపాతంతో పోలిస్తే 30.5 శాతం తక్కువ వర్షం కురిసింది.

జిల్లాలవారీగా భిన్న పరిస్థితులు

రాష్ట్ర సగటు వర్షపాతం మాత్రమే అన్ని ప్రాంతాల పరిస్థితిని ప్రతిబింబించదు. కొన్ని జిల్లాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షం కురిసినా, మరికొన్ని జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఫలితంగా సాగునీటి వనరులపై ఆధారపడి పంటలు సాగు చేసిన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలు ఇప్పటికే ఏపీలో 388 మండలాలు, తెలంగాణలో 365 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించినట్లు కథనంలో పేర్కొన్నారు.

నవంబర్ వర్షాలపై రైతుల ఆశలు

ప్రస్తుతం పొలాల్లో ఉన్న పంటలను కాపాడుకోవడానికి రైతులకు తక్షణం వర్షాలు అవసరం. నవంబర్‌లో వర్షాలు కురిస్తే పంటలకు కొంత ఊరట లభించే అవకాశం ఉంటుంది. అయితే వర్షాలు కురుస్తాయనే అంచనాల ఆధారంగా మాత్రమే సాగు నిర్ణయాలు తీసుకోకుండా, స్థానిక వాతావరణ సూచనలు, నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది.

రబీ సాగుపై ముందస్తు ప్రణాళిక అవసరం

జలాశయాల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల లభ్యతను అంచనా వేసుకున్న తర్వాతే రబీ సాగుపై రైతులు నిర్ణయం తీసుకోవాలి. నీటి వినియోగంలో పొదుపు పాటించడం, తక్కువ నీటితో పండే పంటలకు ప్రాధాన్యం ఇవ్వడం, అందుబాటులో ఉన్న నీటిని కీలక దశల్లో వినియోగించడం వంటి చర్యలు అవసరం. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పంటలవారీగా సూచనలు అందించాల్సిన అవసరం ఉంది.



‘ఈ నగరానికి ఏమైంది’ సీక్వెల్ ట్రైలర్ అప్‌డేట్.. వచ్చేస్తోన్న మ్యాడ్ గ్యాంగ్!

టాలీవుడ్ యువతను ఊపేసిన కల్ట్ హిట్ సినిమా ఈ నగరానికి ఏమైందికి సీక్వెల్‌గా వస్తున్న చిత్రం ‘ఈఎన్ఈ రీపీట్’ టాలెండ్ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ తెరకెక్కించిన ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొనగా.. తాజాగా ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ ఒక క్రేజీ అప్‌డేట్‌ను ప్రకటించి సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చారు. ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ను నవంబర్ 3వ తేదీ సాయంత్రం 5:00 గంటలకు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ చిత్రంలో విశ్వక్ సేన్, అభినవ్ గోమటం, శ్రీకాంత్ మగంటి, వెంకటేష్ కాకుమాను తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్ పతాకంపై తెరకెక్కుతున్న ఈ సినిమాకు వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు. కాగా, ఈ పూర్తి స్థాయి ఎంటర్‌టైనర్ సినిమా నవంబర్ 19, 2026 న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ట్రైలర్‌తో సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేయడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది.

మ్యూజిక్ డైరెక్టర్‌పై క్లారిటీ.. అనిరుధ్, జీవీ ప్రకాష్‌లకు నో ఛాన్స్, బాలయ్య సినిమా అప్‌డేట్ ఇదే!



నందమూరి నటసింహం బాలకృష్ణ, దర్శకుడు కొరటాల శివ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ చిత్రం చీదీఖ 112పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలయ్య మాస్ ఇమేజ్‌కు కొరటాల శివ మార్క్ కథనం తోడైతే థియేటర్లలో అభిమానులకు పండగే అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో పూజా కార్యక్రమాలతో ఈ సినిమాను ఘనంగా ప్రారంభించారు. ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. అయితే ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన సంగీత దర్శకుడి ఎంపికపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. చీదీఖ 112కు సంగీతం అందించబోయే దర్శకుడు ఎవరనే విషయంపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. తొలుత తమిళ స్టార్ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ఈ ప్రాజెక్ట్‌కు పనిచేయబోతున్నారని ప్రచారం జరిగింది. అయితే ఆయన వరుస సినిమాలతో బిజీగా ఉండటంతో ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు కథనాలు వెలువడ్డాయి. ఆ తర్వాత అనిరుధ్ స్థానంలో మరో ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్‌ను తీసుకున్నారంటూ వార్తలు వచ్చాయి. దీంతో బాలయ్య సినిమాకు జీవీ ప్రకాష్ సంగీతం అందించబోతున్నారని అభిమానులు భావించారు. ఈ వార్తలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంతో మ్యూజిక్ డైరెక్టర్ ఎంపికపై ఆసక్తి మరింత పెరిగింది. సంగీత దర్శకుడి ఎంపికపై వస్తున్న వరుస ప్రచారాలకు చిత్ర బృందం తాజాగా స్పందించింది. అనిరుధ్ రవిచందర్, జీవీ ప్రకాష్ కుమార్‌లలో ఎవరినీ ఇప్పటివరకు అధికారికంగా ఖరారు చేయలేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం పలువురు సంగీత దర్శకులతో చర్చలు జరుగుతున్నప్పటికీ తుది నిర్ణయం తీసుకోలేదని అంటున్నారు.



పా. రంజిత్ ‘వేట్టువం’ రిలీజ్ డేట్ ఫిక్స్.. సంక్రాంతి 2027 బరిలో భారీ యాక్షన్ ఎపిక్!

సరికొత్త కథాంశాలతో సినిమాలను తెరకెక్కిస్తూ టాలీవుడ్, కోలీవుడ్‌లలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ దర్శకుడు పా. రంజిత్ తెరకెక్కిస్తున్న మోస్ట్ అంటెసిపేటెడ్ ప్రాజెక్ట్ ‘వేట్టువం’ విడుదలకు సంబంధించిన అఫిషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చేసింది. ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు మేకర్స్ ముహూర్తం ఫిక్స్ చేశారు. ప్రతిష్టాత్మకమైన సంక్రాంతి 2027 కానుకగా వచ్చే ఏడాది జనవరిలో ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా వెల్లడించారు. ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్ అండ్ టీజర్ ఇప్పటికే సోషల్ మీడియాలో భారీ హైప్‌ను క్రియేట్ చేశాయి. ఇది ఒక ఇంటెన్స్ పోస్ట్-అపొకలిప్టిక్ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కుతోంది. హాలీవుడ్ కల్ట్ క్లాసిక్ మూవీ ‘మ్యాడ్ మాక్స్: ఫ్యూరీ రోడ్’ తరహా వైబ్స్ మరియు ఎలిమెంట్స్‌తో ఈ సినిమా ఉండబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. భూమి విధ్వంసం, కార్పొరేట్ సిండికేట్లు మరియు ప్రాచీన సంస్కృతికి మధ్య జరిగే పోరాట నేపథ్యంలో ఈ కథ సాగనుంది. ఈ చిత్రంలో టాలెంటెడ్ హీరో ఆర్య హీరోగా నటిస్తుండగా, శోభిత ధూళిపాళ వి.ఆర్. దినేష్ రవి కీలక పాత్రలు పోషిస్తున్నారు. వీరితో పాటు కలైయరసన్, గురు సోమసుందరం, జాన్ విజయ్, షాబీర్ తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. నీలం ప్రొడక్షన్స్ మరియు లెర్న్ అండ్ టీచ్ ప్రొడక్షన్ సంస్థలు సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ప్రముఖ సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి అదిరిపోయే మ్యూజిక్ అందిస్తున్నారు.

రామ్ చరణ్ - సుకుమార్ సినిమా ప్రారంభోత్సవానికి వేళాయె.. ఆసక్తికర పోస్ట్ పెట్టిన దర్శకుడి భార్య!



మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్, క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కలయికలో తెరకెక్కనున్న భారీ చిత్రం కోసం మెగా అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ‘రంగస్థలం’ వంటి సంచలన విజయం తర్వాత ఈ ఇద్దరూ మరోసారి కలిసి పనిచేస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయం బయటకు వచ్చింది. రేపు ఈ చిత్రం ఘనంగా ప్రారంభం కానుండగా, అంతకంటే ముందే సుకుమార్ భార్య తబితా సుకుమార్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచింది.తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో తబితా సుకుమార్ ఈ సినిమా గురించి భావోద్వేగపూరితంగా స్పందించారు. సుకుమార్ భార్యగా ఈ ప్రాజెక్ట్ తనకు ఎంతో గర్వంగా, ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ సినిమా రచన కోసం సుకుమార్ ఎంత కష్టపడ్డారో, ఎన్ని గంటలు శ్రమించారో తనకు తెలుసని తెలిపారు. ఆయన పెట్టిన కష్టం, అభిరుచి, అంకితభావం ఇప్పుడు తెరపైకి రాబోతుండటం ఎంతో ప్రత్యేకంగా అనిపిస్తోందని ఆమె వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ కోసం సుకుమార్ ఎంతో సమయం కేటాయించి కథపై పనిచేశారని తబితా తన పోస్ట్‌లో వివరించారు. ఆయన రచనలో చూపించిన శ్రమ, పట్టుదల తనకు తెలుసని చెబుతూ.. ఆ కష్టం ఒక రూపం దాల్చడం చూడటం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అంతేకాదు, ఎంతో అభిమానాన్ని సంపాదించుకున్న రామ్ చరణ్ -- సుకుమార్ కలయిక రెండోసారి ప్రేక్షకుల ముందుకు వస్తుండటంతో అంచనాలు మరింత పెరిగాయని తెలిపారు. తబితా పెట్టిన ఈ పోస్ట్ మెగా అభిమానులను ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా సుకుమార్ కథ కోసం ఇంతగా కష్టపడ్డారనే విషయం అభిమానుల్లో సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ గురించి రకరకాల వార్తలు ప్రచారంలో ఉండగా, తాజాగా దర్శకుడి భార్య చేసిన వ్యాఖ్యలు కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి. ఈ సినిమా ప్రారంభోత్సవం రేపు ఘనంగా జరగనుంది. ఈ వేడుకతో ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు బయటకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా సినిమా ఏ తరహా కథతో తెరకెక్కనుంది? ఇందులో రామ్ చరణ్ పాత్ర ఎలా ఉండబోతోంది? అనే ప్రశ్నలకు కొంత స్పష్టత రావచ్చని అభిమానులు ఆశిస్తున్నారు. ‘రంగస్థలం’లో రామ్ చరణ్‌ను పూర్తిగా భిన్నమైన పాత్రలో చూపించి సుకుమార్ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇప్పుడు మరోసారి వీరిద్దరూ జతకట్టడంతో ఈసారి ఎలాంటి కథను ఎంచుకున్నారనే ఆసక్తి నెలకొంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలు రేపటి వేడుకలో వెల్లడయ్యే అవకాశముంది.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512